జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 49 | హైదరాబాద్, డిసెంబరు 08 మంగళవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

## ఈ నెల 27 నుంచి రైతుబంధు సాయం



హైదరాబాద్ : రెండో విడుత రైతుబంధు పంపిణీకి సంబంధించి ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, సీఎస్ సోమేశ్ కుమార్, ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ నెల 27 నుంచి జనవరి 7వ తేదీ వరకు రైతుబంధు సాయం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతుకు సాయం అందించాలన్నారు. రైతుల ఖాతాలోనే నేరుగా డబ్బు జమ చేయాలని ఆదేశించారు. రైతుబంధు కోసం రూ. 7,300 కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. రైతులందరికీ పది రోజుల వ్యవధిలో డబ్బులు జమ చేయాలన్నారు.

## పాత చట్టాలతో...
# కొత్త శతాబ్దాన్ని నిర్మించడం అసాధ్యం:మోదీ



న్యూఢిల్లీ,డిసెంబరు 07, ప్రజాపాలన : పాత చట్టాలతో కొత్త శతాబ్దాన్ని నిర్మించలేమని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. అభివృద్ధి జరగాలంటే సంస్కరణలు ఎంతో అవసరమని, శతాబ్దాల కింద చేసిన చట్టాలు ప్రస్తుతం భారంగా మారాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం 'ఆగ్రా మెట్రో రాయ్ ప్రాజెక్ట్' ను వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పై వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ రైతులు ఆందోళన చేస్తుండటం, 8న భారత్ బంద్ నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. "అభివృద్ధి కావాలంటే సంస్కరణలు అత్యావశ్యకం. నూతన సౌకర్యాలు కల్పించాలన్నా, నూతన నిర్ణయాలు తీసుకోవాలన్నా... సంస్కరణలు కచ్చితం. గత శతాబ్దపు చట్టాలతో నూతన శతాబ్దాన్ని నిర్మించలేం.'' అని మోదీ వ్యాఖ్యానించారు. సంస్కరణలనేవి నిరంతరాయంగా జరిగే ప్రక్రియ అని, గత శతాబ్దంలో కొన్ని చట్టాలు ఉపయోగంలో ఉండేవని, కానీ ఈ శతాబ్దానికి అవి భారంగా మారాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సంస్కరణలు కొన్ని రంగాలకు, శాఖలకు మాత్రమే పరిమితమయ్యేవని, కానీ తమ ప్రభుత్వంలో మాత్రం అన్ని రంగాలకూ సంస్కరణలను విస్తరించామని ప్రధాని మోదీ తెలిపారు.

## ఉదయం 11 నుంచి 3 గంటల వరకే
# 'భారత్ బంద్':రాకేశ్ టికాయత్



న్యూఢిల్లీ,డిసెంబరు 07, ప్రజాపాలన : 'భారత్ బంద్' కార్యక్రమాన్ని ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహిస్తామని భారతీయ కిసాన్ యూనియన్ అధికార ప్రతినిధి రాకేశ్ టికాయత్ ప్రకటించారు. తమ బంద్ ద్వారా సామాన్య ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తాము బంద్‌ను ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తామని, తమ తమ విధుల నిమిత్తం కార్యాలయాలకు వెళ్లే వారు నిరభ్యంతరంగా వెళ్లవచ్చని, ఆ తర్వాత 3 గంటలకు బంద్‌ను ముగిస్తామని, ఆ సమయంలో కార్యాలయాలు కూడా ముగుస్తాయని ఆయన పేర్కొన్నారు. అత్యవసర సర్వీసులైన అంబులెన్స్‌లు, పెళ్లిళ్లు యథావిధిగానే జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. తమ నిరసనను శాంతియుతంగా కొనసాగిస్తామని, తమ నిరసన వ్యక్తం చేయడానికి దీనిని ఓ పద్ధతిగా మాత్రమే ఎంచుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కేంద్రం తీసుకొచ్చిన విధానాలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోమన్న సంకేతాలను ఇవ్వడానికే దీనిని నిర్వహిస్తున్నట్లు రాకేశ్ టికాయత్ తెలిపారు.

# 'బంద్'కు మద్దతివ్వం : మమతా బెనర్జీ



కోల్‌కతా,డిసెంబరు 07, ప్రజాపాలన : రైతులకు వ్యతిరేకంగా చేసిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. సవరణ చేయడం కుదరకపోతే మోదీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. వెస్ట్ మిద్నాపూర్‌లోని ఓ ర్యాలీలో మాట్లాడుతూ... 2006 లో సింగూరు వేదికగా దాదాపు 26 రోజుల పాటు నిరశన చేసిన విషయాన్ని మమత ఈ సందర్భంగా గుర్తు చేశారు. సింగూరులో జరిగిన కార్యక్రమాన్ని తామెన్నడూ మరిచిపోమని తెలిపారు. తాము 'బంద్' కు మద్దతిచ్చే ప్రసక్తే లేదని అయితే రైతుల డిమాండ్లకు మాత్రం పూర్తి మద్దతు ఉంటుందని ఆమె ప్రకటించారు. బయటి వారికి బెంగాల్ లో ఎప్పటికీ ప్రవేశం ఉండదని, బెంగాల్ ప్రజలు కూడా వారికి ఎన్నడూ ప్రవేశం కల్పించకూడదని మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. బెంగాల్ పై బీజేపీ పట్టు సాధించకుండా పోరాటం చేస్తూనే ఉంటానని, ప్రజలు కూడా బీజేపీని అడ్డుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంత సమర్థవంతంగా పనిచేసినా, ప్రతిపక్షాలు తమపై లేనిపోని బురదనే చల్లుతున్నాయని మండిపడ్డారు. రాఫెల్ అవినీతి, పీఎం కేర్స్ వివరాలను బహిర్గతం చేయరు కానీ... ఆఫన్ తుపాను వల్ల జరిగిన నష్టం విషయంలో మాత్రం లెక్కలడుగుతున్నారని మమత తీవ్రంగా మండిపడ్డారు.

# ఖమ్మం కార్పొరేషన్ ఇతర కార్పొరేషన్లకు ఆదర్శం



ఖమ్మం,డిసెంబరు 07, ప్రజాపాలన : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఇతర కార్పొరేషన్లకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, మరికొన్ని పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఐటీ హబ్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులు పూర్తి చేయించుకున్నారు. మంత్రి పువ్వాడ వార్షిక నివేదిక ద్వారా ఖమ్మం అభివృద్ధిని వివరించారు. పువ్వాడ వంటి ప్రజాప్రతినిధి ఉండటం ఖమ్మం ప్రజల అదృష్టమని చెప్పారు. రాష్ట్రంలో ఖమ్మానికి మించిన కార్పొరేషన్ లేదన్నారు. స్థానికంగా వీధి వ్యాపారుల ప్రాంగణం ఏర్పాటు చేశారు. ఖమ్మం కార్పొరేషన్‌కు ఇతర మున్సిపాలిటీల మేయర్లను పంపించి అధ్యయనం చేయిస్తామన్నారు. ప్రజాప్రతినిధులకు పారదర్శకత అవసరం.. అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఖమ్మం రహదారుల అభివృద్ధి కోసం రూ. 30 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని బుగ్గపాడులో త్వరలో ఫుడ్ పార్క్ ప్రారంభిస్తామన్నారు. ఉమ్మడి ఏపీలో ఐటీ అనేది హైదరాబాద్‌కే పరిమితం అయ్యేది. ఐటీ పరిశ్రమ వికేంద్రీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఐటీని ద్వితీయ శ్రేణి పట్టణాలకు విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, సిద్దిపేటలో ఐటీ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటీ హబ్‌లో 19 కంపెనీలు ప్రారంభించామని తెలిపారు. ఐటీ హబ్ ఫేజ్-2 కోసం రూ. 20 కోట్లు త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. ఖమ్మం ఐటీ హబ్‌కు నాలుగు ప్రొడక్ట్స్ కంపెనీలు వచ్చాయి. ఇది ఖమ్మం పట్టణం యువతకు మంచి ప్రేరణను ఇస్తుందన్నారు. స్థానికంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఖమ్మం యువత ఐటీ హబ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖమ్మం ఐటీ హబ్‌లో నైపుణ్యాభివృద్ధి కేంద్రం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. చాలా మంది పిల్లలకు బుక్ నాలెడ్జ్ ఉంది కానీ.. నైపుణ్యం లేకుండా పోయింది. అలాంటి పిల్లల కోసమే టాస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మంలో పీవీ విగ్రహం ఆవిష్కరించడం సంతోషం కలిగించిందన్నారు. నిరంతరం నేర్చుకోవడం అన్నది పీవీ జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన అంశం అని కేటీఆర్ తెలిపారు.

# చైనా నుంచి తగ్గిన దిగుమతులు.. పెరిగిన ఎగుమతులు

న్యూఢిల్లీ, డిసెంబరు 07, ప్రజాపాలన :ఈ ఏడాది చైనా నుంచి భారత్‌కు దిగుమతులు తగ్గగా మరోవైపు భారత్ నుంచి చైనాకు ఎగుమతులు పెరిగాయి. ఓ వైపు కరోనా వల్ల ఆర్థిక పరిస్థితులపై ప్రభావం, మరోవైపు తూర్పు లధక్ సరిహద్దులో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగినప్పటికీ 11 నెలల్లో భారత్ నుంచి చైనాకు ఎగుమతులు 16 శాతం పెరిగాయి. మరోవైపు అదే సమయంలో చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 13 శాతం తగ్గాయి. ఈ మేరకు చైనా కస్టమ్స్ డేటా సోమవారం వెల్లడైంది. దీని ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు 59 బిలియన్ డాలర్ల ఉత్పత్తులు చైనా నుంచి భారత్‌కు ఎగుమతి అయ్యాయి. గత ఏడాది ఎగుమతులతో పోల్చితే 13 శాతం మేర తగ్గుదల నమోదైంది. మరోవైపు సరిహద్దు వివాదాన్ని చైనా రాజకీయం చేయకపోవడం వల్లనే భారత్ నుంచి చైనాకు 19 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరిగాయని ఆ దేశ మీడియా వెల్లడించింది. గతంతో పోల్చితే భారత్‌కు ఎగుమతులు 16 శాతం పెరిగాయని తెలిపింది. కాగా, కరోనా వల్ల భారత్‌లో అంతర్గత డిమాండ్ తగ్గడం, ప్రభుత్వం ఆంక్షల నేపథ్యంలో



చైనా నుంచి దిగుమతులు 13 శాతం తగ్గాయని 'గ్లోబల్ టైమ్స్' పేర్కొంది. చైనా నుంచి భారత్ ఎక్కువగా ఆర్గానిక్ కెమికల్స్, ఎరువులు, యాంటీ బయోటిక్స్, అల్యూమినియం ఫోయిల్‌ను దిగుమతి చేసుకున్నది. మరోవైపు భారత్ నుంచి చైనాకు ముడి ఇనుము, ముడి డైమాండ్స్, కాటన్, గ్రానైట్ స్టోన్, చేపలు వంటివి ఎక్కువగా ఎగుమతి అయ్యాయి.

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATIONS
SNEHA MACS
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 32,300 మంది సభ్యులతో 40 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకుపోతున్న సంస్థ
స్నేహక్లబ్ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా
మీ మనవళ్లకు మరియు మనవరాళ్లకు కానుకగా
మీ డిపాజిట్ 6 సం॥ కే రెట్టింపు (Double)
డిపాజిట్ మీద 6 సం॥ కాలపరిమితి తప్పనిసరి
For further details contact
8886699256, 7036355522, 9948725373, 8886699235
కార్పొరేట్ ఆఫీస్: 6-2-29/3/12, 3వ అంతస్థు, దౌలత్ ప్లాజా, లక్డికాపూల్, హైదరాబాద్-500 004
రిజిస్టర్ నెం. AMC/VSP/DCO/2008/2446 DATED 07-03-2008
మెయిన్ ఆఫీస్: డోర్ నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-16

# నేడు భారత్ బంద్

## రైతుసంఘాల బంద్ పిలుపు కు అధికార టిఆర్ఎస్ మద్దతు

## సంఘీభావంగా బంద్ లో పాల్గొంటున్న పలు కార్మిక, విద్యార్థి ,ఉద్యోగ సంఘాలు

**(కేంద్రం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారు. ఢిల్లీ శివార్లలో రహదారులను దిగ్బంధం చేశారు. కొన్ని రోజులుగా రోడ్లపైనే తిష్ట వేశారు. అక్కడే తిండి, అక్కడే నిద్ర. కొంత మంది తమ కుటుంబాలతో పాటు తరలివచ్చి ఈ ఆందోళనల్లో పాల్గొంటున్నారు. అదేవిధంగా రైతు లతో కేంద్రం చర్చలు విఫలం కావడంతో మంగళవారం రైతులు భారత్ బంద్ కు పిలువు నిచ్చారు.రైతుసంఘాల బంద్ పిలుపు కు అధికార టిఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపగా సంఘీభావంగా పలు కార్మిక , విద్యార్థి ,ఉద్యోగ సంఘాలు బంద్ లో పాల్గొంటున్నయి.)**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8, ప్రజాపాలన :కొత్త చట్టాలు రైతులకు మేలు చేస్తాయని ప్రధాని నరేంద్రం మోదీ చెబుతున్నారు. ఈ చట్టాలతో రైతుల ఆదాయం పెరిగి ఆర్థికంగా బలపడతారని హామీ ఇస్తున్నారు. అన్నదాతలకు ఎలాంటి హాని జరగదని భరోసా ఇస్తున్నారు. అయినా.. రైతులు తమ ఆందోళన విరమించడం లేదు. రైతులతో కేంద్ర ప్రభుత్వం జరిపిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ డిసెంబర్ 8న భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు.కొత్త చట్టాలతో కార్పొరేట్లకే లాభమని, తమకు ఒరిగేదేమీ లేదని రైతులు పేర్కొంటున్నారు. 3 వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునే వరకు ఆందోళన కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో అసలు ఆ వ్యవసాయ చట్టాల్లో ఏముంది? రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు? అన్నదాతలు చెబుతున్న అభ్యంతరాలేమిటీ? తదితర అంశాల గురించి ప్రజాపాలన పాఠకుల కోసం సంక్షిప్తంగా..

**రైతుల (సాధికారత, రక్షణ) ధరల హామీ, సేవల ఒప్పంద చట్టం:**

ఏ పంటలకైనా.. రైతులు తమ ఉత్పత్తులకు సంబంధించి కొనుగోలుదారుతో ఒప్పందం కుదుర్చుకోవచ్చు. దీనికి కాల పరిమితి కనీసం ఒక పంట కాలం నుంచి గరిష్టంగా ఐదేళ్ల వరకు ఉంటుంది. రైతులు పంట వేయడానికి ముందే కొనుగోలుదారులతో ఒప్పందం చేసుకోవచ్చు. వివాదాల పరిష్కారానికి మూడంచెల వ్యవస్థ ఉంటుంది.



**ప్రభుత్వం ఏం చెబుతోంది**

పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలు రైతులతో ఒప్పందాలు చేసుకోవడానికి ముందుకొస్తాయి. దీంతో తమ పంట ఉత్పత్తుల అమ్మకాల విషయంలో రైతులకు భరోసా కలుగుతుంది.

ముందే ధర తెలుసుకోవడం వల్ల రైతు తన పెట్టుబడిని నియంత్రణలో ఉంచుకోవచ్చు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లభిస్తాయి. అమ్మకాల ప్రక్రియలో ఉండే ఇబ్బందులన్నీ తొలగిపోతాయి.ఇదీలా ఉండగ నిత్యావసర సరకుల (సవరణ) చట్టం ప్రకారంనిత్యావసరాల జాబితాలో ఉన్న వస్తువుల ఉత్పత్తి, సరఫరా, పంపిణీ, అమ్మకాల నియంత్రణ అధికారం కేంద్రానికి ఉంటుంది. వినియోగదారుల ప్రయోజనాలను రక్షిస్తూనే నిత్యావసరాలపై నియంత్రణ వ్యవస్థను సరళీకరిస్తాం. వ్యవసాయ రంగంలో పోటీ ఏర్పడుతుంది. తద్వారా రైతుల ఆదాయం పెరుగుతుంది. పంట ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి సదుపాయాలు పెరుగుతాయి. తద్వారా పంట వ్యర్థాలు పెద్ద మొత్తంలో తగ్గుతాయి.

**రైతుల అభ్యంతరాలు**

ఈ చట్టం ద్వారా ఒప్పంద సేద్యం బలపడే ప్రమాదం ఉంది. కార్పొరేట్ కంపెనీలు ప్రపంచవ్యాప్త డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగు చేయాలని రైతులపై ఒత్తిడి తీసుకొస్తాయి. అదే జరిగితే దేశంలో పంటల వైవిధ్యం దెబ్బతింటుంది. ఇప్పటికే పత్తి, సోయా లాంటి పంటలు కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి వెళ్లిపోయాయి. రసాయనాలు, యంత్రాలు, శుద్ధి, కమొడిటీ ట్రేడింగ్, సూపర్ మార్కెట్ల నిర్వహణను బడా సంస్థలే నిర్వహిస్తు న్నాయి. వీటిని జవాబుదారీ చేయడం కష్టం. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో బహుళజాతి సంస్థలే లాభపడ్డాయి. ఆయా ప్రాంతాల్లో, దేశాల్లో డిమాండ్‌లో హెచ్చుతగ్గులను ఆసరాగా చేసుకొని బడా కంపెనీలు ఉత్పత్తులను పెద్ద ఎత్తున నిల్వ చేస్తున్న దాఖలాలు ఉన్నాయి.దళారులు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించే ప్రమాదం ఉంది. ఇటీవల ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించిన సందర్భంలో ఇదే జరిగిందని, తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# కార్యకర్తల సమీష్టి కృషితో టిఆర్ఎస్ విజయం సాధించాం

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





కుత్బుల్లాపూర్,(ప్రజాపాలన) : ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు చేసినా కార్యకర్తల సమీష్టి కృషితోనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చింతల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి రశీదాబేగంకు గెలుపుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సోమవారం చింతల్ డివిజన్ పరిధిలోని వైఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల కృతజ్ఞత సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోజు రోజుకు ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న టీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు ప్రతి పక్షాలు విశ్వ ప్రయత్నాలు చేశారన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో టిఆర్ఎస్‌కు పని చేయడంతొ తిరిగి కార్పొరేటర్‌గా రశీదాబేగం విజయం సాధ్యమైందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఓటు వేసి కార్పొరేటర్‌గా బాధ్యతను తిరిగి అప్పగించారని, రెట్టింపు ఉత్సాహంతో డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు మహమ్మద్‌రఫీ, నాయకులు వెంకటేష్‌గౌడ్, శేఖర్‌రావు, బస్వరాజ్, వాహిద్ ఖురేషి, అఖిల్ సాయిగౌడ్, ప్రభాకర్‌గుప్త, చంద్ర, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధు, యాదగిరి, చందు, అశోక్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**నిరుపేదలకు అండగా నిలిచి ఆదుకుంటా**

నిరుపేదలకు అండగా నిలిచి ఆదుకుంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పాపిరెడ్డినగర్‌కు చెందిన హెచ్.వెంకటేష్ (26) కూలీ పనులు చేస్తూ 2017జూలై 7వ తేదిన ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఆసుపత్రికి తరలించినప్పటికి అప్పటికే మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భాధిత కుటుంబానికి అండగా నిలిచి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి బాధిత కుటుంబానికి రూ.4 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును సోమవారం తన నివాసం వద్ద బాధితులకు ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ నియోజకవర్గ ప్రజలకు గిఫ్ట్ స్మైల్ అంబులెన్స్

### చేవెళ్ళ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 ( ప్రజాపాలన ) : తాండూర్ నియోజకవర్గ ప్రజలకు గిఫ్ట్ స్మైల్ అంబులెన్స్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని చేవెళ్ళ ఎం.పి డాక్టర్ రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పరిధిలో గల తాండూర్ పట్టణ కేంద్రంలోని జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్ ను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ..ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి ఒక గిఫ్ట్ స్మైల్ అంబులెన్స్ ను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ అంబులెన్స్ ను ఎం.పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు వెంకటేష్ చారి, బిర్కట్ రఘు, టైలర్ రమేష్,అశోక్, వీరప్ప, శ్రీకాంత్ రెడ్డి,సమి,గణేష్, అత్లఫ్, తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి

### జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి యాదవ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 ( ప్రజాపాలన ) : పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ప్రజాపాలన తో మాట్లాడుతూ..పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు సామాజిక వర్గాలకు రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. దేశంలో 56 శాతం బీసీ జనాభా కలిగినా ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకపోవడం విడ్డూరమన్నారు. వివక్షకు గురైన అన్ని వర్గాలకు వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన కులాలతో సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. లోక్ సభలో బిసి బిల్లు పెట్టి 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో ఉన్న 14 పార్టీలు సంసిద్ధత వ్యక్తం చేశాయని గుర్తు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ టిడిపి డీఎంకే అన్నాడీఎంకే సమాజ్వాదీ రాష్ట్రీయ జనతాదళ్ జనతాదళ్ యునైటెడ్ కాంగ్రెస్ పార్టీ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అప్నా దళ్ లోక్దళ్ ఎస్ పి బి ఎస్ పి పార్టీలు బిసి బిల్లుకు మద్దతు ఇవ్వడానికి అంగీకరించాయి బిజెపి పార్టీ అంగీకరిస్తే బీసీ బిల్లు ఒక్కరోజులో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ బీసీ వర్గానికి చెందిన వారు బీసీలంతా నరేంద్ర మోడీ పై ఆశలు పెట్టుకున్నారు. నరేంద్రమోడీ హయాంలోనే బిసి బిల్లు పెట్టకపోతే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. లోక్సభలో 94 మంది బీసీ లోక్సభ సభ్యులు ఉన్నారు. పార్టీలకతీతంగా మద్దతు ఇవ్వాలి లేకపోతే బీసీ వర్గానికి చెందిన లోక్సభ సభ్యులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారి హెచ్చరించారు.

## భారత్ బంద్ కు ఎఐటియుసి, సిపిఐ మద్దతు

మందమర్రి డిసెంబర్ 12: ప్రజాపాలన: కేంద్ర ప్రభుత్వ కార్మిక –రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు రైతులు తలపెట్టిన భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతు ను ప్రకటించారు. దేశానికి అన్నం పెట్టే రైతు తమ హక్కులను హరించే విదంగా కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకు వచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎముకలు కొరికే చలిని సైతం లెక్క చేయకుండా గత 10రోజులుగా దేశ రాజధాని డిల్లిలో పోరాటం చేస్తుంటే కేంద్రప్రభుత్వం ఒకవైపు రైతులపై ఉక్కుపాదం మోపుతూ మరోవైపు చిల్లర బేరాలాడుతూ రైతులను రైతుపోరాటాలను అవమానిస్తుంది అన్నారు. అందువలన మంగళవారం జరగబోయే భారత్ బంద్ లో ప్రతీ ఒక్కరం, వ్యాపారస్తులు, ఆటో డ్రైవర్లు, ఈ బందులో పాల్గొని భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మందమర్రి పట్టణ సిపిఐ, ఎఐటియుసి కమిటీలు కోరారు.

## భారత్ బంద్ ను విజయవంతం చేయాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి



మల్లాపూర్, డిసెంబరు 07 ( ప్రజాపాలన ) :కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన చట్టమును వ్యతిరేకిస్తూ దేశంలోని రైతులు ఈ నెల 8 తేదీన భారత్ బంద్ కు పిలుపునిచ్చాయి. తదనుగుణంగా రైతులు చేపడుతున్న బంద్ కు మల్లాపూర్ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు సహకరించాలని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మర్రిపెల్లి సతమ్మ మల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పుంద్ర లక్ష్మారెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి భారత్ బంద్ కు సిపిఐ (ఎం ఎల్) రెడ్ స్టార్ సంపూర్ణ మద్దతు

### సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని. విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని నేడు వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న భారత్ బంద్ కు సిపిఐ (ఎంఎల్ )రెడ్ స్టార్ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ రాజధాని లో గత కొన్ని రోజులుగా ఉద్యమాన్ని చేపడుతున్నప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. రైతులు చేపడుతున్న న్యాయమైన డిమాండ్ ల పరిష్కారం కోసం సి.పి.ఐ ఎం.ఎల్ రెడ్ స్టార్ పూర్తి స్థాయి లో మద్దతుగా నిలుస్తుందన్నారు. నేడు జరిగే సమ్మెలో మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకుల తో కలిసి బంద్ లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## గీతా కార్మికునికి తీవ్ర గాయాలు



వలిగొండ ప్రజాపాలన ప్రమాద వశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికునికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని వేములకొండ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేములకొండ గ్రామా చెందిన పులిపలుపుల ఐలయ్య రోజు మాదిరిగా సోమవారం కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాద వశాత్తు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం క్షతగాత్రున్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

## ఓంకార్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన పలువురు నాయకులు



పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 7 ప్రజాపాలన:ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం లో సిపిఎం జిల్లా నాయకులు నేలకొండపల్లి మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రచ్చా నర్సింహారావు గారి పెద్ద కుమారుడు ఓంకార్ ఈరోజు మధ్యాహ్నం నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో అనారోగ్యంతో చనిపోయారని తెలియ గానే ఘటనా స్థలానికి చేరుకొని శ్రద్ధాంజలి ఘటించిన పలువురు బండి రమేష్ గుడవర్తి నాగేశ్వరరావు ఏటుకూరి రామారావు పలువురు సిపిఎం జిల్లా నాయకులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .

## నట్టల నివారణ మందులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



జగిత్యాల, డిసెంబర్ 07 (ప్రజాపాలన): జగిత్యాల మండల చలిగల్ గ్రామంలో ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. గ్రామంలో పశు వైద్య పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మేకలు గొర్లకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగారాం గౌడ్ ఏఎంసి చైర్మన్ దామోదర్ రావు పిఏసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి సర్పంచ్ ఎల్లా గంగానర్సు రాజన్న పద్మ తిరుపతి సత్యం శ్రీనివాస్ వైద్య సిబ్బంది డిఏఓ సురేష్ ఏఓ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయండి

వలిగొండ ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఢిల్లీలో హర్యానా,పంజాబ్,ఉత్తరప్రదేశ్ రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా అఖిల పక్ష రైతు సంఘాల పిలుపుమేరకు నేడు జరిగే భారత్ బంద్ కు ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ సుదర్శన్ తెరాస పట్టణ అధ్యక్షుడు అయిటిపాముల రవిందర్ లు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక గ్రామ పంచాయితీ భవనంలో సిపిఎం,సిపిఐ మండల కార్యదర్శులు మద్దెల రాజయ్య,పోలేపాక యాదయ్యల అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను దొడ్డిదారిన తీసుకొచ్చి రైతులపై బలవంతంగా రుద్దిందని దీన్ని 24 రాజకీయ పార్టీలు 250 రైతు సంఘాలు వ్యతిరేకిస్తూ భారత్ బంద్ నిర్వహిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం నిర్బంధ పద్దతిలో వ్యవహరిచండం వల్ల నేడు 4 రాష్ట్రాల రైతులు దేశ రాజధానికి వచ్చి ఆందోళన చేస్తున్నారని వీరిని ధర్నాకు రాకుండా అడ్డుకున్నారని రహదారులను ధ్వంసం చేశారని బాష్పవాయుగోళాలను రబ్బరు బుల్లెట్లు వినియోగించి రైతులను అడ్డుకున్నారని రైతుకు స్వేచ్ఛగా పోరాడే హక్కులు లేకుండా చేస్తున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే బంద్ కు స్వచ్ఛందంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల నాయకులు బొల్ల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలేపాక సత్యనారాయణ సిపిఎం సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి కూర శ్రీనివాస్ సిపిఐ పట్టణ కార్యదర్శి సలబద్రి రవిందర్ కాంగ్రెస్ నాయకులు కాసుల వేంకటేశం,సయ్యద్ బాబా,సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కందాడి సత్తిరెడ్డి,కల్కురి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.





## జిహెచ్ఎంసి ఎలక్షన్ లో పోలీస్ బృందానికి కోవిడ్19 మొబైల్ ర్ధాక్ టెస్టులు

బాలాపూర్ : ప్రజాపాలన : బాలాపూర్ మండలం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ బృందానికి గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎలక్షన్ సిబ్బందిలో పాల్గొన్న పోలీస్ బృందాలకు సోమవారం నాడు మీర్పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కోవిడ్19 మొబైల్ ర్ధక్ టెస్టులు నిర్వహించారు. రాచకొండ నియమనిబంధనల ప్రకారం మీర్పేట్ పోలీస్టేషన్ బృందం 102 మంది మొబైల్ ర్ధాక్ టెస్టులు చేయించుకున్నారు. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు సీ.ఐ మహేందర్ రెడ్డి, ఎస్.ఐ అనంత రాములు, మొత్తానికి నెగిటివ్ వచ్చింది. ప్రతి ఒక్కరూ భయభ్రాంతులకు గురి కాకుండా ఎప్పటికప్పుడు టెస్ట్ చేయించుకుని కుటుంబ సభ్యులతో సమాజంలో జీవించగలనని మీర్పేట్ పోలీస్ స్టేషన్ బృందం సి ఐ కోరారు.

## సీఎం రిలీఫ్ పండ్ కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



సారంగాపూర్/బీరుపూర్, డిసెంబర్ 07 (ప్రజాపాలన): సారంగాపూర్ మండలం కేంద్రంలో సీఎం రిలీఫ్ పండ్ 16 మందికి 4 లక్షల 59 వేలు మరియు కళ్యాణలక్ష్మీ శాదిముభారక్ 39 మందికి 39,04,524 రూపాయల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున జడ్పీటీసీ మెడిపెల్లి మనోహర్ రెడ్డి తహశీల్దార్ తిరుమల్ ఎంపీడీవో పుల్లయ్య రాజేందర్ రెడ్డి సోల్లు సురేందర్ జోగినపల్లి సుధాకర్ రావు ఢిల్లీ రామారావు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వెంపల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

**సాయుదరైతాంగ పోరాట వీరవనిత**
**తెలంగాణ ప్రజానికానికి ఎంతోస్పూర్తి**



మల్లాపూర్, డిసెంబరు 07 ( ప్రజాపాలన ): పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా సమ సమాజ అభివృద్ధికి, కులమతాలకు అతీతంగా అందరూ పాటుపడాలనే ఆశయంతో సోమవారం వి.వి. రావుపేట్ గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ప్రతిష్ఠించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంపెల్లి గ్రామ సర్పంచ్ బిట్ల సరోజన నరేష్ ఎం.పి.టి.సి గుగ్లావత్ భూమి రాజేందర్ వెంకట్రావు పేట్ గ్రామ సర్పంచ్ జాగుల మమత రాజేశం ఎం.పి.టి.సి తోట సుజాత శ్రీను కలిసి ఆవిష్కరించారు. బిట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తిప్రధాత వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. తోట శ్రీను రైతులకు, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను సహించలేకనే చాకలి ఐలమ్మ ముందుకు వచ్చి ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని అంటూ, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన వీర వనిత ఐలమ్మ అని, రజకులు చైతన్యవంతులై అభివృద్ధిలో ముందుకు దూసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంపెల్లి గ్రామ ఉప సర్పంచ్ వెల్మల నడిపి నర్సయ్య, వెంకట్రావుపేట్ గ్రామ ఉప సర్పంచ్ కొడిమ్యాల రవి, గంగ గౌరీశ్వర చైర్మన్ ఎల్లాల కృష్ణ రెడ్డి, ఇరు గ్రామాల రజక సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి , సీఎం ఆసన్న పథకం కింద ఆ డివిజన్ కి చెందిన రోడ్ సరిత గారికి 37,500 రూపాయల చెక్కును మన తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా బాధితురాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, కార్పొరేటర్ భీమిడి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంత కూలీలందరికి పనులు

### ఉపాధి హామీ ద్వారా వ్యవసాయేతర కూలీలకు పనులు కల్పిస్తాం ఎంపిడిఒ సుభాషిణి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 ( ప్రజాపాలన ) : వ్యవసాయ పనులకు పోను మిగిలిన కూలీలందరికి ఉపాధి హామీ ద్వారా పనులు కల్పిస్తామని వికారాబాద్ ఎంపిడిఒ సుభాషిణి తెలిపారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజాపాలన తో మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఎండాకాలంలో గ్రామీణ ప్రాంత వాసులకు కూలీ పనులను అప్పగిస్తామని అన్నారు. వ్యవసాయ పనులకు వెళ్ళేవారు కాకుండా మిగతా గ్రామీణ ప్రాంత వాసులకు ఉపాధి హామీ ద్వారా పనులు కల్పిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పనులు డిసెంబర్ మాసం నుండి ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో కొంతమంది కూలీలతో పనులు చేయిస్తున్నామని వివరించారు. మిగతా కూలీలు అందరూ ఉపాధి హామీ పనులకు రావలసిందిగా కోరుచున్నారు. రోజుకు ఒక కూలీకి 237 రూపాయల చొప్పున చెల్లిస్తామన్నారు. గ్రామాల్లో డైవర్షన్, డ్రేయిన్స్, ల్యాండ్ లెవెలింగ్, ట్రెంచప్, పొదలు తొలగింపు వంటి పనులు ప్రారంభించామని అన్నారు. పనులు కావలసినవారు గ్రామ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 100 రోజులు పూర్తి కాని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. వికారాబాద్ మండల పరిధిలో 113 కల్లాలకు గాను రెండు కల్లాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని వివరించారు. ఇప్పటివరకు 6 కల్లాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. మైలార్ దేవరంపల్లిలో 2, నారాయణపూర్ గ్రామంలో 4 కల్లాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. నారాయణపూర్ గ్రామానికి చెందిన ఘణపురం వెంకటయ్య కల్లం నిర్మాణం పనులు పూర్తి చేసుకున్నాడు.

## బడుగు బలహీన వర్గాల సమస్యలను తరిమికొట్టేందుకు రాజ్యాంగం రచించిన అంబేద్కర్



మర్పల్లి డిసెంబర్ 7 ప్రజా పాలన: బడుగు బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి నడిపించాలని భారత రాజ్యాంగశాస్త్రం ముఖ్య కారకం అని మర్పల్లి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు ఆదివారం అంబేద్కర్ 64వ వర్ధంతి కార్యక్రమాన్ని రాత్రి9 గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన చేసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించి కొద్దిసేపు మౌనం పాటించారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు దేశంలో సామాన్య ప్రజలు బ్రతకడానికి భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఈ ఆలోచన రాకపోతే చిన్న వర్గాల ప్రజలు ఏమైపోతుందో అని ఆవేదన చెందారు అంబేద్కర్ 64 వ వర్ధంతి కార్యక్రమాన్ని గుర్తుచేస్తూ యువకులు కన్నీరుమున్నీరయ్యారు అన్ని కుల మత భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు విధి విధానాలను కల్పించి చట్టాలను ఏ సమస్యకు ఏ చట్టం వర్తిస్తుందో ఆ విధంగా చట్టాలను రూపొందించిన ఏకైక వ్యక్తి డాక్టర్ బీహార్ అంబేద్కర్ అని యువకులు 64 వ వర్ధంతి వేడుకలు చేసి మౌనం పాటిస్తూ కంటతడి పెట్టుకున్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ప్రభాకర్ ఈశ్వర్ గోపాల్ స్వరాజ్ జ్ఞానేశ్వర్ హనోక్ కృష్ణ వార్డు మెంబర్ దేవయ్య అనిల్ కుమార్ ప్రేమ్ కుమార్ నర్సింలు దాని యల్ జీ నర్సింలు ప్రశాంత్ నరేష్ శేఖర్ నతానియేలు నడిమి దొడ్డి చిన్న పౌలు షద్రక్ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నిర్మూలనకు సహకరించండి

**ప్లాస్టిక్ అమ్మకాలు చేపడితే**
**రూ 1000 రూపాయలు జరిమానా..**
**వర్తక వ్యాపారాలు సమావేశంలో**
**కమిషనర్ రమాదేవి, చైర్పర్సన్ మొండితోక లతా**



మధిర,డిసెంబరు 07, ప్రజాపాలన :మధిర మున్సిపాలిటీ పరిధిలోని వర్తక వ్యాపారాల దుకాణాలలో ప్లాస్టిక్ అమ్మకాలు, కొనుగోలు చేపట్టవద్దని ప్లాస్టిక్ నిర్మలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈరోజు వర్తక వ్యాపారుల సమావేశంలో కమిషనర్ రమాదేవి చైర్పర్సన్ మొండితోక లత పేర్కొన్నారు. రేపటి నుండి అమ్మకాలు చేపడితే రూ 1000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని వర్తక వ్యాపారులు గమనించుకొని సహకరించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు వారి షాపు ముందు శానిటైజర్ ఏర్పాటు చేయాలని సూచించారు.వర్తక వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని తెలిపారు. ప్లాస్టిక్ నిర్మాణాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణంలోని వర్తక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎమ్.ఎల్.సి కవితకు అభినందనలు

**తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం అధ్యక్షులు రాజేశం గౌడ్**



వెల్గటూర్, డిసెంబర్ 07 (ప్రజాపాలన) నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్.ఎల్.సి కల్వకుంట్ల కవితను హైదరాబాద్ గృహము లో కలిసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం అధ్యక్షులు రాజేష్మం గౌడ్ ఆదివారం రోజు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. అదేవిధంగా హైదరాబాద్ జి.హెచ్.ఎం.సి ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్సీ కవిత ను కలిసి అభినందించినట్లు ఆయన ఒక ప్రకటనలోతెలిపారు. తెలంగాణ జాగృతి సంస్థను ఏర్పాటుచేసి బతుకమ్మ పండుగా,తెలంగాణ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన కవిత రాజేశం గౌడ్ పేర్కొన్నారు.

## మండల యువమోర్చా మరియు ఓబీసీ అధ్యక్షులుగా వెంకటేష్, రాజ్ కుమార్





సారంగాపూర్, డిసెంబర్ 07 (ప్రజాపాలన): సారంగాపూర్ మండల యువమోర్చ్ అధ్యక్షుడుగా డిటి వెంకటేష్ ఓబిసి మండల యువమోర్చా అధ్యక్షుడుగా ఏసాల రాజు కుమార్ ను (రేచపల్లి) సారంగాపూర్ మండల అధ్యక్షుడు జిల్లా దిశ కమిటీ మెంబర్ ఎండబెట్ల వరుణ్ కుమార్ నియమించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతిస్తాం

మెట్ పల్లి, డిసెంబర్ 07(ప్రజాపాలన): కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 8న దేశ వ్యాప్తంగా భారత్ బంద్ జరగనున్న నేపథ్యంలో బందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మెట్ పల్లిలో బందును విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బందు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వ్యాపార వాణిజ్య వర్గాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని ఆయన కోరారు. అందరం కలిసి రైతుల సంక్షేమం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు చట్టం తో రైతులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. నూతన రైతు చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దుల వద్ద పది రోజులుగా రైతులు ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. రైతుల సంక్షేమానికి పని చేయాల్సింది పోయి రైతులను ఇబ్బందులకు గురి చేసే చట్టాలను కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదన్నారు. రైతులను ఇబ్బంది పెట్టి ఈ ప్రభుత్వం ఎక్కువకాలం ఉండలేదని, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈయన ఈ నెల 8న ఇచ్చిన భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. భారత్ బంద్ ను విజయవంతం చేయడానికి రైతులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. రైతులు తమ ఆందోళనను తీవ్రతరం చేయకముందే కేంద్ర ప్రభుత్వం దిగి రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖుతుబొద్దిన్ పాషా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెట్టి లింగం కోటగిరి వెంకట స్వామి బెజ్జారపు శ్రీనివాస్ అబ్దుల్ హఫీజ్ మండల అధ్యక్షుడు అంజి రెడ్డి అంది మారుతి బాపూజీ జావీద్ మహమ్మద్ అజ?



ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 08, డిసెంబరు 2020

## గాంధేయ అధ్యయనాల పెన్నిధి

కార్యాచరణశీలురు స్వతఃన్యాయనిష్ఠాపరులు. ప్రజల పోకడలను వారు తరచు విమర్శిస్తుంటారు. పండితులు స్వార్థపరులు. పదే పదే కాకపోయినా దాపరికంతో వ్యవహరించడం కద్దు. కార్యాచరణవాది, ప్రాజ్ఞుడు అయిన ఎనుగ శ్రీనివాసులు రెడ్డి స్వార్థపరుడూ కాదు, తాను ఆచరించని నీతులను ఉపదేశించేవాడూ కాదు. ఆయనలో ధైర్యసాహసాలు, విజ్ఞతా వివేకాలు దయాదాక్షిణ్యాలు, సత్యవర్తన, సదాచారాలతో చెట్టాపట్టాల్ వేసుకొని మంచితనానికి ఒరవడి అవుతున్నాయి.ఎనుగ శ్రీనివాసులు రెడ్డి ప్రపంచానికి ఇ ఎస్ రెడ్డిగా సుపరిచితుడు. ఈ మంచి మనిషిని నేను మొట్టమొదట 1994లో న్యూయార్క్‌లో కలుసుకున్నాను. గోపాలకృష్ణ గాంధీ నుంచి ఒక పరిచయ లేఖను తీసుకువెళ్ళాను. ఈ అపురూప వ్యక్తి 'గొప్ప గాంధీ– జ్ఞాన నిధి' అని గోపాలకృష్ణ నాకు చెప్పారు. అదొక సార్థక నామం. పాతికేళ్ళకు పైగా ఆ మనీషి మహోదాత్తతకు నేను సాక్షిని. నా పర్సనల్ కంప్యూటర్‌లో 'ఇ ఎస్ రెడ్డి మెటీరియల్, ఇన్‌స్టాల్‌మెంట్ 1, 2, 3' అనే పేరుతో మూడు పెద్ద ఫోల్డర్లు ఉన్నాయి. గోపాల్ గాంధీ స్నేహితుడు (ఇప్పుడు నాకూ మంచి మిత్రుడు) అనేక సంవత్సరాలుగా నాకు కానుకగా ఇచ్చిన వందలాది ఫైళ్లు ఆ ఫోల్డర్స్‌లో ఉన్నాయి. వాటిలో కొన్నిటిని ఈ–మెయిల్స్ ద్వారా మరికొన్నిటిని సిడిల రూపేణా కొరియర్ ద్వారా ఆయన నాకు పంపారు. నా హితుడు, మిత్రుడు ఉదారంగా ఇచ్చిన ఆ కానుకలలో ఆరు భాషలలోని న్యూస్‌పేపర్లు, మ్యాగజైన్‌లలోని వ్యాసాలు, గాంధీ సహచరులకు సంబంధించిన పదచిత్రాలు, మహాత్ముని మరణానంతరం ప్రచురితమైన ప్రశంసాత్మక, విమర్శనాత్మక రచనలు, ఇంకా మరెన్నో ఉన్నాయి.గాంధీ సాహిత్య పారంగతుడిగా ప్రపంచ ప్రసిద్ధుడు కాక ముందు ఇ ఎస్ రెడ్డి మరో రంగంలో విశిష్టుడిగా వెలుగొందారు. 1924లో దక్షిణ భారతావనిలోని ఒక స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో జన్మించిన శ్రీనివాసులురెడ్డి తన వృత్తి జీవితాన్ని న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో గడిపారు. ఆ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలోని జాతి వివక్ష వ్యతిరేక కేంద్రానికి ఆయన నేతృత్వం వహించారు. దక్షిణాఫ్రికాలో భయానక జాత్యహంకార పాలనను రూపుమాపేందుకు, ఆ దేశం వెలుపల అకుంఠిత కృషి చేసిన ప్రముఖులలో ఆయన అగ్రగణ్యుడు. ఉద్యోగ విరమణ అనంతరం తన అరవైలలో విద్వత్ వ్యాసంగాలకు ఇ ఎస్ రెడ్డి అంకితమయ్యారు. గాంధీ జీవిత కృషి, ప్రభావం, వారసత్వం పై ఆయన డజన్‌కు పైగా పుస్తకాలు వెలువరించారు. మరో రెండు పుస్తకాలు ప్రచురణ క్రమంలో ఉన్నాయి. గాంధీ జీవిత విశేషాల గురించి, తన వద్ద ఉన్న విషయ సామగ్రిని ఆయన అడిగిన వారందరికీ ఉదారంగా అందుబాటులో ఉంచేవారు. ఇ ఎస్ రెడ్డి నిజంగా చాలా అరుదైన విద్వజ్ఞుడు. గాంధీ అధ్యయనపరులకు తోడ్పడంతో పాటు నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ, యేల్ విశ్వవిద్యాలయం మొదలైన వాటికి వేలాది డాక్యుమెంట్లను బహూకరించారు. అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమానికి మొదటి కంప్యూటర్‌ను ఆయనే సమకూర్చారు. ఆ ఆశ్రమంలోని గాంధీ లేఖలను ఆ కంప్యూటర్ తోనే డిజిటైజ్ చేశారు.ఇ ఎస్ రెడ్డి కొద్ది రోజుల క్రితం మరణించారు. నాకూ, నా లాంటి గాంధీ అధ్యయనపరులకు ఆయన అందించిన సహాయాన్ని గుర్తు చేసుకోవడమే ఈ వ్యాసం ఉద్దేశం. గాంధీకి సంబంధించిన అపార మౌలిక సమాచారాన్ని పంపించడంతో పాటు తప్పక చదవవలసిన కొన్ని పుస్తకాల గురించి కూడా ఆయన నాకు తెలియజేశారు. దక్షిణాఫ్రికాలో గాంధీ నిర్వహించిన సత్యాగ్రహాలకు ప్రత్యక్ష సాక్షులు అయిన భవాని దయాళ్, రజోభాయి పటేల్ రాసిన పుస్తకాలు వాటిలో చాలా ముఖ్యమైనవి, అరుదైనవి. గాంధీ జీవిత చరిత్ర రచనకు నేను ఉపక్రమించినప్పుడు ఇ ఎస్ రెడ్డి నాకు ఇలా రాశారు: 'మీరు గాంధీ, యూదుల గురించి ఒక అధ్యాయం రాయాలి. పాశ్చాత్య పండితులు ఈ అంశంపై శ్రద్ధ చూపడం లేదు. లూయి ఫిషర్ తన గాంధీ జీవిత చరిత్రలో, 'జర్మనీలోని యూదులు మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకోవాలి' అని చేసిన ఉటంకింపే అందుకు కారణం. అరబ్‌లతో స్నేహ సంబంధాలకు కృషి చేసిన యూదు ప్రముఖులు మార్టిన్ బూబర్ జుడా ఎల్ మాగ్నెస్‌కు గాంధీ రాసిన లేఖలను మీకు పంపుతున్నాను'. దక్షిణాఫ్రికాలో తన సత్యాగ్రహాల గురించి గాంధీ స్వయంగా ఒక పుస్తకం రాశారు. ఆ పుస్తకంలో ప్రస్తావించిన కొన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఇ ఎస్ రెడ్డి నాకు సూచించారు. 2009లో రాసిన ఒక లేఖలో ఆయన ఇలా పేర్కొన్నారు: 'దక్షిణాఫ్రికా సత్యాగ్రహాలలో తమిళులు నిర్వహించిన పాత్రకు గాంధీ సముచిత ప్రాధాన్యమివ్వలేదు. గుజరాతీలు, పార్సీల గురించే ఆయన ఎక్కువగా రాశారు. సామాజిక జీవితంలో వారితో ఆయనకు గల అను బంధమే అందుకు కారణమై ఉంటుంది. అయితే గుజరాతీ వ్యాపారులు ఆ సత్యాగ్రహాల నుంచి వైదొలిగినప్పుడు తంబినాయుడు నేతృత్వంలో తమిళులు ఆ సత్యాగ్రహాలు కొనసాగేందుకు విశేషంగా తోడ్పడ్డారు. దక్షిణాఫ్రికా జీవితంలోనే గాంధీ సామాజిక దార్శనికత రూపుదిద్దుకున్నదని ఆయన వ్యాఖ్యానించారు. 'దక్షిణాఫ్రికాలోని తన అనుభవాల కారణంగానే రైతులు, కార్మికులు, మహిళలకు తన ఉద్యమాలలో భాగస్వాములను చేశారు. వ్యాపారులు ఉద్యమం నుంచి వైదొలగగా అనేక అవస్థల నెదుర్కొంటూ కూడా పేదప్రవాసులు గాంధీని అనుసరించారు. 1913లో గాంధీ మహిళలను సత్యాగ్రహంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ఆయన పిలుపునకు ప్రతిస్పందించిన మహిళల సంఖ్య అధికంగా లేనప్పటికీ వారి అంకితభావం ఎంతోమంది మహిళలకు ఆ తరువాత స్ఫూర్తినిచ్చింది'.గాంధీ జీవితం, ఉద్యమాలకు సంబంధించి తన దగ్గర ఉన్న అపార సమాచారాన్ని ఆయనపై పరిశోధనలు చేస్తున్నవారందరికీ ఇ ఎస్ రెడ్డి చాలా ఉదారంగా అందుబాటులో ఉంచారు. గాంధీ వ్యక్తిత్వం, స్వభావంపై కూడా ఆయనకు పరిపూర్ణమైన అవగాహన ఉంది. 2011లో నేను రాసిన ఒక వ్యాసంలో గాంధీకి, మన సమకాలిక 'పవిత్ర' బాబాలు, గురువుల మధ్య ఉన్న వ్యత్యాసాల గురించి వ్యాఖ్యానించాను. బాబా రామదేవ్ గురించి ప్రస్తావిస్తూ అవినీతికి వ్యతిరేకంగా ఆమరణ దీక్షకు పూనుకున్న ఆయన పోలీసులు వేదిక వద్దకు రాగానే దీక్షను విరమించి వెళ్ళిపోవడం గురించి పేర్కొన్నాను. రాజకీయవేత్త, సామాజిక సంస్కర్త అయిన గాంధీ నైతిక, ఆధ్యాత్మిక జీవితానికి కూడా సమ ప్రాధాన్యమిచ్చాడని రాశాను. అయితే రాజకీయ కార్యకలాపాల వలే నైతిక అన్వేషణలను ఆయన బహిరంగంగా చేయలేదని, తన ఆశ్రమంలో మాత్రమే చేశారని గుర్తుచేశాను. గాంధీ దృష్టిలో ఏకాంతమూ, ఆధ్యాత్మికత కలసికట్టుగా ఉంటాయని పేర్కొన్నాను. ఉద్యమాల మధ్యకాలంలో మహాత్ముడు సబర్మతి, సేవాగ్రాం ఆశ్రమాలలో ఆలోచన, అన్వేషణ, ఆధ్యాత్మిక కార్యకలాపాలలో ఉండేవారని పేర్కొంటూ నేటి బాబాలు, గురువులు ఒక్కరోజుకూడా అలా ఉండరని విమర్శించాను. పోలీసుల ఒత్తిడితో ఢిల్లీ నుంచి నిష్క్రమించిన బాబారామదేవ్ తొలుత హరిద్వార్‌లో దీక్షను ప్రారంభించారు. ఇరవై నాలుగు గంటలు గడవక ముందే ఆయన దీక్షా స్థలిని నోయిడాకు మార్చారు. అనేక టీవీ ఛానెల్స్ ప్రధాన కార్యాలయాలు నోయిడాలో ఉన్న విషయం ఆయనకు బాగా తెలుసు మరి. నా వ్యాసాన్ని చదివిన ఇ ఎస్ రెడ్డి ఒక సుదీర్ఘ లేఖ రాశారు. రామదేవ్ లాంటి వారు ప్రచార కండూతిపరులే గానీ ఆధ్యాత్మికవేత్తలు కాదనే అభిప్రాయంతో ఏకీభవించారు. అయితే గాంధీ విషయమై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేటి బాబాల వలే ప్రచారానికి గాంధీ ఆరాటపడక పోయినప్పటికీ తన ఆలోచనలు, ఆధ్యాత్మిక అనుభవాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు గాంధీ చాలా శ్రద్ధ చూపేవారని ఇ ఎస్ రెడ్డి పేర్కొన్నారు. 'గాంధీ ఏకాంతంగా ధ్యానం చేసేవారు. అయితే ఆయన మత నిష్ఠ వ్యక్తిగతమైనది కాదు. ఆయన ప్రార్థనా సమావేశాలు బహిరంగంగా జరిగేవి. అన్ని మతాలను ఆయన సమంగా గౌరవించారు. గాంధీ ఆధ్యాత్మికతే రాజకీయాలలో పాల్గొనేలా ఆయన్ని పురిగొల్పింది. సమాజంలోని అన్యాయాలను రూపుమాపడమనేది ఆయనకు ఒక ఆధ్యాత్మిక ప్రేరణ. అరవిందుడి వలే ఆశ్రమ జీవితానికే గాంధీ పరిమితం కాలేదు, తనను అనుసరించమని ప్రజలను ఆయన అడుగలేదు. కాషాయ వస్త్రాలు ధరించలేదు. పేద రైతు వలే వస్త్రధారణ చేశారు. ఆయనకు తన వైఫల్యాలు ఏమిటో బాగా తెలుసు. కనుకనే తనను మహాత్ముడిగా ఆరాధించడాన్ని ఆయన అంగీకరించలేదని ఇ ఎస్ రెడ్డి అన్నారు. ఇ ఎస్ రెడ్డితో పరిచయమైన రెండు దశాబ్దాల అనంతరం ఆయన జన్మదినం 1924 జనవరి 1 అని వికీపీడియా ద్వారా తెలుసుకున్నాను. నిజంగా మీ పుట్టినరోజు ఆ తేదీయేనా అని అడిగాను. ఎందుకంటే మా నాన్నగారు కూడా అదే సంవత్సరం, అదే నెల, అదే రోజున జన్మించారు. వికీపీడియా సమాచారాన్ని శ్రీనివాసులురెడ్డి ధ్రువీకరించలేదు. అలా అని నిరాకరించలేదు. ఏమైనా గాంధీ అధ్యయనపరుడిగా నా మేధో ప్రస్థానానికి 'తండ్రి'గా ఇ ఎస్ రెడ్డిని నేను గౌరవిస్తాను. చాలా మంది ఇతర గాంధీ అధ్యయనవేత్తలకు కూడా ఆయనే స్ఫూర్తి. అమెరికన్ చరిత్రకారులు నికో స్లేట్, ఇయాన్ దేశాయిబీ దక్షిణాఫ్రికా చరిత్రకారులు ఉమా మెస్త్రీ, కల్పనా హీరాలాల్‌బీ భారతీయ చరిత్రకారులు అనీల్ నౌరియా, వేణు మాధవ్ గోవిందు, గోపాల కృష్ణ గాంధీ, త్రిదీప్ సుహృద్ మొదలైన వారి మేధో ప్రస్థానాలకు ఆయన విశేషంగా దోహదం చేశారు. కార్యాచరణశీలురు స్వతః న్యాయనిష్ఠాపరులు. ప్రజల పోకడలను వారు తరచు విమర్శిస్తుంటారు. పండితులు స్వార్థపరులు, పదే పదే కాకపోయినా దాపరికంతో వ్యవహరించడం కద్దు. కార్యాచరణవాది, ప్రాజ్ఞుడు అయిన ఎనుగ శ్రీనివాసులు రెడ్డి స్వార్థపరుడూ కాదు, తాను ఆచరించని నీతులను ఉపదేశించేవాడూ కాదు. ఆయనలో ధైర్యసాహసాలు, విజ్ఞతా వివేకాలు దయాదాక్షిణ్యాలు, సత్యవర్తన, సదాచారాలతో చెట్టాపట్టాల్ వేసుకుని మంచితనానికి ఒరవడి అవుతున్నాయి. నాకు తెలిసిన మహోన్నత మానవుడు ఇ ఎస్ రెడ్డి. స్వార్థరాహిత్యానికి ఆయన ఒక దృష్టాంతం. ఆయన వారసత్వం అజరామరమైనది.

# బ్రాండ్ మోదీ సరే, టీమ్ మోదీ ఏదీ?

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనను తాను ఒక కారణ జన్ముడుగా భావించుకుంటారు. భావి తరాల భారతీయులు ఆయన్ని ఆ విధంగా గౌరవిస్తారా? పాలనాదక్షత గల వ్యక్తులను మంత్రులుగా నియమించి, ఉద్దండ ఆర్థిక వేత్తల, లోకహితులైన న్యాయకోవిదుల, శాస్త్ర సరిహద్దులను తరచి చూస్తున్న వైజ్ఞానికుల, నవీన సైనిక నిపుణుల, దౌత్యనీతి దురంధరుల సలహాలను మరింత శ్రద్ధతో విని, వారి సూచనలను పాటించివున్నట్టయితే మోదీ నేడు మరింత మెరుగ్గా వెలుగొందుతుండేవారు. భారతదేశమూ అనుపమానంగా అలరారుతుండేది

ప్రజాస్వామ్యంలో ఎంతటి సమర్థ నాయకులనైనా ప్రజలు తిరస్కరిస్తారు. ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలి. అయితే తిరస్కృత నాయకులు పాలనా దక్షత గల వారయినప్పుడు జాతి పురోభివృద్ధికి వారి సేవలను ఉపయోగించుకోవద్దూ? 2018 డిసెంబర్‌లో మిత్రుడైన ఒక పారిశ్రామిక వేత్తతో మాటా మంతీ జరిపాను. నా స్నేహితుడు కేంద్ర ప్రభుత్వానికి సన్నిహితుడు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పరాజయం పాలయిన రోజులవి. ఆ ఓటమితో ముగ్గురు ముఖ్యమంత్రులు అధికారాన్ని కోల్పోయారు. వారి రాజకీయ ప్రాభవమూ తగ్గిపోయింది.నా మిత్రునికి ఒక సూచన చేశాను: 2019 మే సార్వత్రిక ఎన్నికలలో ప్రధానమంత్రి విజయం సాధించినప్పుడు ముఖ్యమంత్రి పదవిని కోల్పోయిన ముగ్గురు రాజకీయ వేత్తలను కేంద్ర కేబినెన్‌లోకి తీసుకోవాలి. ప్రస్తావిత ముగ్గురు రాజకీయవేత్తలూ వివాదరహితులేమీ కాదు. అయితే వారు పాలనా దక్షులు. సామాన్య ప్రజలకు చెప్పుకోదగ్గ శ్రేయస్సును సమకూర్చిన వారు . మహారాజా సింధియా వంశ సంజాతురాలైన వసుంధరా రాజె అహంకృత అయినప్పటికీ సంస్కృతి, లలిత కళల్లో శ్రద్ధాసక్తులున్న విద్యావతి. పర్యాటక మంత్రిగా దేశానికి ఆమె గొప్ప మేలు చేయగలరు. శివరాజ్ సింగ్ చౌహాన్ పాలన వ్యాపమ్ కళంకితమైనప్పటికీ ఆయన విధానాలు మధ్యప్రదేశ్ రైతుల జీవితాలను గణనీయంగా మెరుగుపరిచాయని విమర్శకులు సైతం అంగీకరించారు. మోదీ రెండో ప్రభుత్వంలో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ప్రభావశీలమైన పురోగతికి చౌహాన్ తోడ్పడేవారు కాదూ? ఛత్తీస్‌గఢ్‌లో రమణ్ సింగ్ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన అప్రతిష్ఠను మూటగట్టుకున్నది. అయితే సమాజంలోని నిరుపేదలకు ఆహారాన్ని పంపిణీ చేయడంలో మరే ఇతర రాష్ట్రంలో కంటే గణనీయమైన సత్ఫలితాలను ఆయన సాధించారు. మోదీ రెండో కేబినెట్ కు ఆయన ఉపయోగకరమైన అదనపు పాలనా సమర్థుడు కాదూ? బీజేపీకి అనుకూలంగా వుండే నా మిత్రుడు నా అభిప్రాయంతో ఏకీభవించారు. మోదీ మొదటి ప్రభుత్వం సైతం ప్రతిభా సంపన్నులతో ఏమీ అలరారలేదు. ఉన్న కొద్ది మంది అనుభవజ్ఞులైన మంత్రులూ– మనోహర్ పారీకర్ , సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ– అనారోగ్య పీడితులే. రెండో కేబినెట్‌లో, ప్రస్తావిత ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులను చేర్చుకుని వుంటే ప్రభుత్వ కార్యక్రమాలను మరింత ప్రభావశీలంగా అమలు చేయడానికి దోహదం జరిగివుండేది. అయితే నరేంద్ర మోదీ రెండో సారి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలను చేపట్టిన తరువాత ఆ నాయక త్రయాన్ని తన కేబినెట్‌లో చేర్చుకోలేదు. అదే సమయంలో రాజకీయ ప్రత్యర్థులను, మతపరమైన మైనారిటీలను జాతి శత్రువులుగా చిత్రించే ప్రతిభాపాటవాలు ఉన్న రాజకీయవేత్తలకు మంత్రి పదవులను కట్ట బెట్టారు. మరింత శోచనీయమైన విషయమేమిటంటే జైట్లీ, సుష్మా, మనోహర్‌ల మరణంతో పాటు ప్రథమశ్రేణి వృత్తి నైపుణ్యాలు, జాతిహిత భావన పరిపూర్ణంగా గల వారు కేంద్ర ప్రభుత్వం నుంచి నిష్క్రమించడం. దీంతో దేశ పాలనా పరిస్థితులు మరింతగా దిగజారిపోయాయి.

మోదీ మొదటి ప్రభుత్వానికి నలుగురు ఉద్దండ ఆర్థికవేత్తలు..రఘురామ్ రాజన్, అరవింద్ సుబ్రమణియన్, ఉర్జిత్ పటేల్, అరవింద్ పనగారియా – సలహాల లబ్ధి సమకూరుతుండేది. 2019 నాటికి వారు ప్రభుత్వం నుంచి వైదొలిగారు. వారి స్థానంలో నియమితులయినవారికి ఆ నలుగురికి ఉన్న వృత్తిగత విశ్వసనీయత కొరవడింది. మోదీ మొదటి ప్రభుత్వ హయాంలో ఆర్థిక మంత్రిత్వ శాఖలోను, ప్రధానమంత్రి కార్యాలయంలోను దేశ శ్రేయస్సుకు అంకిత భావంతో పనిచేసే ఉత్కృష్ట సివిల్ సర్వెంట్స్ వుండేవారు విశేషపాలన అనుభవమూ, వివిధ రంగాలపై సమగ్ర అవగాహన వున్న ఆ అధికారులు స్వతంత్ర ఆలోచనాశీలురు. తమ మనస్సులోని మాటను నిర్భయంగా చెప్పగలిగేవారు. 2019 మేలో మోదీ రెండోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేనాటికి ఈ అధికారులు సైతం ప్రభుత్వం నుంచి నిష్క్రమించారు. ఈ పరిణామాలలో ఒక సామాన్య అంశం కనిపిస్తున్నది. సివిల్ సర్వెంట్స్ గానివ్వండి, ఆర్థిక వేత్తలు గానివ్వండి, సొంత పార్టీకి చెందిన ఇతర రాజకీయ వేత్తలు గానివ్వండి స్వతంత్ర వైఖరితో వ్యవహరించే వారితో నరేంద్ర మోదీ సన్నిహితంగా పనిచేయలేరు. ఒక వేళ కలసికట్టుగా పనిచేసినా అది ఎంతోకాలం సాగదు. ఇందుకు కనీసం మూడు కారణాలు చెప్పవచ్చు. ఒకటి,– స్వభావరీత్యా ప్రధానమంత్రి ఒంటరి వ్యక్తి. స్నేహితులు, కుటుంబం లేని మోదీ పూర్తిగా స్వయం కృషితో అత్యున్నత స్థాయికి ఎదిగిన నాయకుడు. అన్యోన్య భావంతో సంబంధాలు, అనుబంధాలు పెంపొందించుకునే సుగుణాన్ని ఆయన అలవర్చుకోలేదు. రెండు,– మోదీ స్వయం విద్యావంతుడు. తనకుతానుగానే అన్నీ నేర్చుకున్నారు. ప్రతిష్ఠాత్మక విశ్వ విద్యాలయాలలో చదువుకున్న వారిని అనుమానించే తత్వం ఆయనలో ప్రబలంగా వున్నది. (తాను ఎప్పుడూ 'హార్వర్డ్' కంటే 'హార్డ్ వర్క్' కే, అంటే కష్టించి పనిచేసేందుకే ప్రాధాన్యమిస్తాను– అన్న ఆయన సుప్రసిద్ధ(ఒక విధంగా అపఖ్యాతికారకమైన) వ్యాఖ్యే– అందుకు నిదర్శనం). మూడు,– మోదీ స్వయం మోహితుడు. మోదీ ప్రపంచం సంపూర్ణంగా కాకపోయినప్పటికీ చాలా వరకు ఆయన చుట్టూనే పరిభ్రమిస్తుంటుంది. ఆయనే బీజేపీ, ఆయనే ప్రభుత్వం, ఆయనే కేంద్ర కేబినెట్, ఆయనే భారతదేశం. టీమ్ మోదీ అనేది లేదు. ఉండదు. ఎందుకంటే ఒక బ్రాండ్ మోదీ మాత్రమే ఉండి తీరాలి గనుక. పలు ప్రభుత్వాలకు సలహాదారు అయిన ఒక ఆర్థిక విశ్లేషకుడు ఒకసారి నాకు ఇలా చెప్పారు: ప్రస్తుత ప్రధానమంత్రితో కలిసి పనిచేయాలని ఎవరైనా ఆశిస్తుంటే అతడు లేదా ఆమె విధిగా ఒక నియమాన్ని పాటించితీరాలి. అది: సంపూర్ణ విధేయత చూపాలిబీ ఎలాంటి గుర్తింపునూ ఆశించకూడదు. ఈ నియమానికి ఒకే ఒక్కరు మాత్రమే మినహాయింపు– ప్రస్తుత హోంమంత్రి.మోదీ పాలనలో దేశానికి అపార నష్టాన్ని కలుగజేసిన రెండు విధాన నిర్ణయాలు: పెద్ద నోట్ల రద్దు, పౌరసత్వ సవరణ చట్టం. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సలహాకు విరుద్ధంగా మొదటి విధాన నిర్ణయాన్ని తీసుకున్నారుబీ రెండో దాన్ని హోం మంత్రి ద్వారా అమలు జరపడానికి పూనుకున్నారు. ఆకస్మికంగా, నిర్హేతుకంగా పెద్ద నోట్ల ను రద్దుచేయడంతో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుదేలైపోయింది. దేశ ప్రజలు ఆ దెబ్బ నుంచి ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. ఇక పౌరసత్వ సవరణ చట్టం భారతీయ సమాజంలో చీలికలు సృష్టించింది. ఈ రెండు నిర్ణయాలను ఎవరితోనూ సంప్రదించకుండా, ఎటువంటి హెచ్చరిక లేకుండానే తీసుకున్నారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితి గానీ, సందర్భం గానీ ఏ మాత్రం ఆ నిర్ణయాలను డిమాండ్ చేయలేదు. దేశ శ్రేయస్సు, భవిష్యత్తు గురించి సక్రమంగా ఆలోచించే ఎవరైనా సరే ఈ వాస్తవాన్ని అర్థం చేసుకుంటారు. అయితే ప్రధాన మంత్రి అర్థం చేసుకోలేదు. అర్థం చేసుకోలేరు కూడా. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనను తాను ఒక కారణ జన్ముడుగా భావించుకుంటారని ఆయనతో కలిసి పనిచేసిన పారిశ్రామిక వేత్తలు, సివిల్ సర్వెంట్స్ నాకు చెప్పారు. తనకు ముందున్న ప్రధానమంత్రులెవరూ సాధించలేకపోయిన రీతిలో భారతదేశాన్ని మరింత సమగ్రంగా , మౌలికంగా మార్చివేసేందుకు సంకల్పించిన మహోదాత్త నాయకుడుగా మోదీ తనను తాను పరిగణించుకుంటారని వారు తెలిపారు. చీలికలు, ేపలికలు ఉంచునా స్వప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్న ప్రతిపక్షాల



పుణ్యమా అని నరేంద్రమోదీ మూడో పర్యాయం ప్రధానమంత్రి అయ్యే అవకాశమున్నది. అదే జరిగితే ఆ అత్యున్నత పదవిలో నెహ్రూ, ఇందిర తరువాత అత్యధిక కాలం వున్న నాయకుడుగా మోదీ సుప్రసిద్ధడవుతారు. మరి చరిత్రలో నెహ్రూ, ఇందిరల కంటే మోదీ స్థానం సమున్నతంగా వుంటుందా? 2014లో ఆయన మొదటి సారి ప్రధానమంత్రి అయినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా వున్నది. ఆయన మాటను గౌరవించేందుకు, ఆయన ఆదేశాన్ని పాటించేందుకు దేశ ప్రజలు వెనుకాడని సందర్భమది. వరుసగా రెండు సార్వత్రిక ఎన్నికలలో మోదీ ఘన విజయం సాధించారు. ప్రజలు పూర్తి విశ్వాసంతో ఇచ్చిన అధికారంతో ఆయన దేశ ఆర్థిక వ్యవస్థను మరింత సమృద్ధం చేసివుండాల్సిందిబీ దేశ రాజకీయ పేరు ప్రతిష్ఠలను పెంపొందించి వుండాల్సిందిబీ భారతీయ సమాజంలో సామాజిక సామరస్యాన్ని మరింతగా దృఢతరం చేసి వుండాల్సింది.మరి జరిగిందేమిటి? మన ఆర్థిక వ్యవస్థ 2014 మేలో కంటే మరింత బలహీనంగా వున్నది. మన సమాజంలో కుల, మతాల విభజనలు పెచ్చరిల్లిపోయాయి. మన రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్య సంస్థలు రాజీపడుతున్నాయి. క్రమంగా శిథిలమవుతున్నాయి. మన ప్రజాస్వామ్యానికి గౌరవ హాని జరుగుతోంది. భావి తరాల భారతీయులు నరేంద్రమోదీని ఆయన ఆశిస్తున్న విధంగా కారణజన్ముడుగా, మహోదాత్త నాయకుడుగా చూస్తారా? అలా గౌరవించడం జరగక పోతే అందుకొక కారణం ఆయన తన సంకుచితత్వ గతంతో తెగతెంపులు చేసుకోలేక పోవడమే. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్క భారతీయుడి శ్రేయస్సుకు, జాతి సర్వతోముఖాభివృద్ధికి తాను అంకితమయ్యాయనిమోదీ ఎంతగా చెబుతున్నప్పటికీ ఆయన కేవలం ఒక హిందూత్వ అధిక సంఖ్యాక వాదిగా మాత్రమే ప్రజలకు కనిపిస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ శిక్షణకు అనుగుణంగా మాత్రమే ఆయన వ్యవహరిస్తున్నారు.మోదీ వ్యక్తిత్వంలోని స్వయంప్రేమ కూడా ఆయన చారిత్రక ప్రతిష్ఠ సమున్నతికి అవరోధంగా వున్నది. పాలనాదక్షత గల వ్యక్తులను తన కేబినెట్‌లో నియమించి, ఉద్దండ ఆర్థిక వేత్తల, లోక హితులైన న్యాయకోవిదుల, శాస్త్ర సరిహద్దులను తరచి చూస్తున్న వైజ్ఞానికుల, నవీన సైనిక నిపుణుల, దౌత్యనీతి దురంధరుల సలహాలను మరింత శ్రద్ధతో విని, వారి సూచనలను పాటించివున్నట్టయితే మోదీ నేడు మరింత మెరుగ్గా వెలుగొందుతుండేవారు. భారతదేశమూ అనుపమానంగా అలరారుతుండేది.

## రైతు వ్యతిరేక బిల్లును రద్దు చేయాలి

**వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 ( ప్రజాపాలన ) : రైత వ్యతిరేక బిల్లును వెంటనే రద్దు చేయాలని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో అఖిల పక్షం సమావేశాన్ని పురస్కరించుకొని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక బిల్లుకు సంబంధించిన మూడు చట్టాలను రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్నదాతల మేలుకోరి మంగళవారం ఉదయం 9 గంటలకు అతిథి గృహం నుండి పెద్ద సంఖ్యలో రైతులతో ర్యాలీ నిర్వహించనున్నామన్నారు. రైతులు పండించిన పంటను కార్పోరేటర్లు సిండికేట్ గా ఏర్పడి ఇష్టం వచ్చిన ధరకు పంట కొనుగోలు చేస్తారని అన్నారు. ఐదెకరాల లోపు రైతులు ఈ బిల్లు ద్వారా తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. కార్పోరేటర్లకు పట్టం కట్టే వ్యవసాయ బిల్లును వ్యవసాయ బిల్లును మాతో కలిసి వచ్చే పార్టీలతో ధర్నా నిర్వహిస్తామన్నారు. సిపిఎం సిపిఐ సిపిఐ ఎంఎల్ కాంగ్రెస్ మొదలగు పార్టీలే కాకుండా రైతు శ్రేయస్సు కొరకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఎక్కడ ఎన్నికలు జరిగితే ఆ ప్రాంతానికే వరాల జల్లు కురిపిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. బిజెపి ద్వారా టిఆర్ఎస్ కు ప్రమాదముందని గ్రహించి రైతు ధర్నాకు మద్దతు తెలుపుతురన్నారు. ఒక రాష్ట్రానికి సీఎం అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూసి అభివృద్ధి చేయాలని సూచించారు. నరేంద్ర మోడీ ఒక్కొక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని బీరాలు పలికారని ఎత్తిచూపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రత్నా రెడ్డి, కిషన్ నాయక్, అనంత్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకటేష్, కౌన్సిలర్ మురళి, గౌస్, సిపిఎం మల్లేష్, మహిపాల్, సిపిఎంఎల్ మహేందర్, బషీర్, రవూఫ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్లో వీధి దీపాలు కరువు



బాలాపూర్ : ప్రజాపాలన : మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ లో ఉన్న స్థానిక కార్పొరేటర్ మీర్పేట్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న కరెంటు పోల్ కు లైట్స్ పోయినదని అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. అదేవిధంగా 24 వ డివిజన్ లో వివిధ కాలనీలో కరెంట్ స్తంభాలకు ఎల్ ఈ డి బల్బు లేవు.... అని మొరపెట్టుకున్నా ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ అధికారులు కుమ్మక్కై రోజులు గడిచి నెలలు గడుస్తున్నా దినం జరుపుతున్నారు. కానీ పట్టించుకునే ప్రజా ప్రతినిధి ఎక్కడుందని ప్రజలు కార్పొరేటర్ ని నిలదీస్తున్నారు. కార్పొరేటర్ ప్రజల ముందుకు వెళ్లలేక ... అధికారులు చెప్పినట్లు ప్రజలకు చెప్పలేక... టిఆర్ఎస్ పార్టీ ఆదుకుంటుందని, కార్పొరేటర్ ప్రజా ప్రతినిధులు కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు మేము అని చెప్పుకుంటారు. కనీసం వీధి దీపాలు వెయ్యండినీ చెప్పిన పట్టించుకుంటలేరు. స్థానిక కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులను డి ఈ, ఏ ఈ లను ఎలక్ట్రీషియన్ కాంట్రాక్టులను రోజులు గడుస్తున్నాయి. ఈ వీధిలో దీపాలు లేక వృద్ధులు, పిల్లలు, మహిళలు, రాత్రిపూట తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రాత్రి సమయం లో విష సర్పాలు, గ్రామ సింహాలు వాటికి భయభ్రాంతులకు గురవుతున్నారు. వీధి లైట్స్ లేకపోవటానికి కారణం ఇప్పుడైనా అధికారులు స్పందించి వీధి దీపాలు వేయగలరని మనస్ఫూర్తిగా స్థానిక కార్పొరేటర్లు కోరారు.

### ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64 వ వర్ధంతి వేడుకలు

బాలాపూర్ :ప్రజాపాలన : బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ,వికారాబాద్ జిల్లా కేసర గ్రామం లోని ప్రపంచ మేధావి డాక్టర్"బి. ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 64 వ వర్ధంతి ని పురస్కరించుకుని నిర్వహించిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యాతిథిగా ఆర్.కృష్ణన్నతోపాటు బీఎస్పీ రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది. డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ మాట్లాడుతూ.....ఈ దేశంలో ఆర్థికంగా అభివృద్ధి చెందలన్న,ఆత్మగౌరవంగా జీవించాలన్న బహుజన వాదాన్ని ఓటు తో గెల్పించడం తప్ప వేరే మార్గం లేదునీ అన్నారు.దాన్ని దేశంలో కాన్షిరాం గారు చేసి చూపించారు, కానీ ప్రజల్లో మనువాదులు ఉన్నారు కానీ మార్పు చెందే లేదునీ అన్నారు. తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ఆంధ్ర వద్దని తెలంగాణ వాదం గెల్చింది తెలంగాణ వాదాన్ని హిందూ వాదం గెలవడానికి ప్రయత్నం చేస్తోంది. ఈ రెండు వాదాలు గెలిచిన బహుజనుల ఆర్థిక ,ఆత్మగౌరవ స్థితిలో మార్పు రాదు

తెలంగాణ వాదాన్ని,హిందూ వాదాన్ని గెల్పిస్తుంది కూడా బహుజనులే....

బహుజనులు మేలుకొని బహుజన వాదాన్ని ,బీఎస్పీ ని గెలిపిస్తే బహుజనుల జీవితాల్లో మార్పు, చెంది రాజ్యాధికారం సాధ్యమైతుందినీ కోరారు. అందరికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అధిక శాతం ఉన్న ఓటు హక్కును వినియోగించుకున్నారా.. అమ్ముడు పోతున్నారా.... మనం మనువాదులకు మారకముందే మనకున్న ఆయుధం ఓటు హక్కుతో వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య, బి ఎస్ పి రాష్ట్ర నాయకుడు బడంగ్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ , తదితరులు సంఘ సభ్యులు,పాల్గొన్నారు.




# మాతృదేవోభవ అనాధ ఆశ్రమ నిర్వాహకులకు స్నేహ రత్న అవార్డు

బాలాపూర్ : ప్రజాపాలన :బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్ గ్రామంలో ఉన్న మాతృదేవోభవ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరికి కన్నతల్లి ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందించిన వారికి తెలంగాణ రాష్ట్ర స్థాయి. సేవ రత్న అవార్డులను అందజేయడం జరిగింది. మాతృదేవోభవ ఆశ్రమం నిర్వాహకుకి వరంగల్లోని రాజ్యశ్రీ గార్డెన్ లో డా,,గట్టు గిరి కి తెలంగాణరాష్ట్ర స్థాయి సేవరత్న అవార్డు ను కన్నతల్లి ఫౌండేషన్ ప్రెసిడెంట్ కొండమీది రాజన్ బాబు గారి సమక్షంలో ముఖ్య అతిధులు వరంగల్ తూర్పు ఎమ్మెల్య నన్నపునేని నరేందర్ రావు గారి చేతుల మీదుగా బహూకరించారు. ఈ ఆశ్రమను ఏర్పాటుచేసిన గట్టు గిరి మాట్లాడుతూ.... ఈ అవార్డు ను అందుకోవడం చాల సంతోషంగా ఉంది. భవిష్యత్తులో కూడ మరిన్ని సేవాకార్యక్రమాలను విస్తృతపరుస్తూ,మరింతమందికి సహయ,సహకరములు అందిస్తానని తెలియజేస్తూ నేను చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి నన్ను ఈ అవార్డు కన్నతల్లి ఫౌండేషన్ అందించినందుకు కన్నతల్లి ఫౌండేషన్ నిర్వహుకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ చేసుకున్నారు.



## నిరు పేదల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 ( ప్రజాపాలన ) : నిరు పేదల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ, మండల పరిధిలోని 9 మంది లబ్ధిదారులకు రూ.3,69,000 ల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశామని వివరించారు. ఆర్థిక స్థోమతలేని వారు వివిధ అనారోగ్యాలతో బాధ పడుతూ వైద్య సేవలకు నోచుకోని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యం అందించి ఆరోగ్యాన్ని ప్రసాధించటంలో కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. నిరుపేదలకు చేయూతనందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకై ఖరీదైన వైద్య సేవలు అందిస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ కమాల్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాండు, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాటూరు విద్యార్థులకు కవితా పురస్కారాలు



మధిర, డిసెంబరు 07, ప్రజాపాలన :రాజన్న సిరిసిల్ల జిల్లా మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణా బడిపిల్లల కవితాసంకలనం "ఆకుపచ్చని ఆశలతో" అనే పుస్తకంలో మధిర మండలం లోని మాటూరు హైస్కూల్ కు చెందిన రామకృష్ణ, విజిత, నందిని, వెంకట్రావమ్మ, మస్తాన్ బీ, దివ్య అనే విద్యార్థుల కవితలు చింతోజు బ్రహ్మయ్య బాలమణి బాల ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను తీర్చి దిద్దిన తెలుగు భాషోపాధ్యాయులు శ్రీ వేము రాములు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కవితలు రాసిన విద్యార్థుల కు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు కొలగాని ప్రసాద్, మేడేపల్లి శ్రీనివాసరావు, కంచిపోగు ఆదాము గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ ను విజయవంతం చేయండి

**టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య**



పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 27 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం దేశ రాజధాని ఢిల్లీలో రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ బిల్లును వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా ఎముకలు కొరికే చలిలో పోరాటం చేస్తున్న రైతులకు మద్దతుగా తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతు శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని రైతు నష్టం వాటిల్లే రైతు ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నందున పార్లమెంటులో వ్యవసాయ బిల్లును టిఆర్ఎస్ వ్యతిరేకించింది ఎటువంటి చట్టాలను మేము ఆమోదించ అంటూ రైతులకు ఎంతో నష్టం చేసే విధానంగా ఈ బిల్లు ఉన్నందున డిసెంబర్ 8న జరగబోయే భారత్ బంద్ లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మొత్తం పాల్గొనాలని పిలుపుమేరకు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి నాయకత్వంలో నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్యా పిలుపుమేరకు నేలకొండపల్లి మండలంలోని రైతులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు విరివిగా పాల్గొని రైతులు కార్యకర్తలు ఎవరి వంతున వారు బాధ్యతగా తీసుకొని మన సొంత ఇంటి కార్యక్రమంగా భావించి ఈ బందును విజయవంతం చేయవలసిందిగా కోరనైనది.

## చిన్న పిల్లలదుస్తుల పంపిణీ



బ.˘ (దా (ది కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా పాలన : బ.˘ (దా (ది కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ భవానీ శ్రీనివాస వస్త్రాలయం కొత్తగూడెం వారు పంపిన చిన్న పిల్లల దుస్తువులు చర్ల మండలం లో ని లిగాపుపురం పాడు గోంపల్లి గ్రామాలలో గల నిరుపేద చిన్నారులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ , పీ ఓ, చైతన్య మాట్లాడుతూ వనవసీ కళ్యాణ పరిషత్ వారు విద్యార్థులకి విలువలతో కూడిన విద్యను అందిస్తూ గ్రామాల్లో మార్పుకి కృషి చేయడం చాలామంచి కార్యక్రమం అని అభినందించారు ఈ కార్యక్రమంలో వనవసీ జిల్లా మహిళా ప్రముఖ పెద్దడ ఆశలత మండల మహిళా ప్రముఖ బందా స్వరూపరాణి నిలయ ప్రముఖ గొందీ శోభన్ బాబు వార్డు నెంబర్ భీర అధిలక్ష్మి అంగన్ వాడి టీచర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం పోలీస్ సిబ్బందికి కరోనా పరీక్షలు ..!



మండల కేంద్రం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారి రమేష్ నాయక్ కొల్చారం ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. 12మందికి పరీక్షలు నిర్వహించగా ఎస్సై తో పాటు అందరికీ కీ నెగిటివ్ వచ్చినట్లు వైద్యాధికారి తెలిపారు. అలాగే మరికొంతమందికి పరీక్ష నిర్వహించగా వారికి కూడా నేటి వచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ఇమ్మానియేల్ సిబ్బంది సరిత తదితరులు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్న రైతు బిడ్డగా మల్లన్న టీం మద్దతు

పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 7 ప్రజాపాలన : ఖమ్మం,వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనని గెలిపించాలని కోరారు. సందర్భంగా ఆయన నేలకొండపల్లి మండల కేద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్త బందు కు రైతు బిడ్డగా మల్లన్న టీం మద్దతు ఇస్తుంది.రైతు బంధు పథకం అని కేసిఆర్ డ్రామాలాడుతున్నడు..మోదీ కేసిఆర్ ఇద్దరూ రైతులకు మోసం చేస్తానే ఉన్నారు.గురిగింజ నలుపు లెక్క కేసిఆర్ కేంద్రంలు పోరాటమంటున్నాడు.పసల్ భీమా యోజన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయటం లేదు.

మోడీ దిష్టి బొమ్మలతో పాటు రేపు కేసిఆర్ దిష్టి బొమ్మలు కూడా తగల బెట్టాలి.ఖమ్మం ఐటీ హబ్ లో 2 వేల జాబులంటున్నారు...200 వందల మందికైనా చోటుందా.పువ్వాడ బినామీలే ఐటీ కంపనీలు.

ఎన్నికల డ్రామా తప్ప ప్రజలకు వీరి వల్ల ఉపయోగం ఉందా అని అన్నారు.



అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు
1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా
ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా
చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

## ఎంపీ సంతోష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్



మేడిపల్లి, డిసెంబర్7 (ప్రజాపాలన) : రాజ్యసభ సభ్యులు ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ప్రగతి భవన్లో సంతోష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## స్మశానవాటికలో ప్రహరిగోడ మరియు బాత్ రూమ్స్ పనులకు శంకుస్థాపన



మేడిపల్లి, డిసెంబర్7 (ప్రజాపాలన) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ పార్వతినగర్ లో స్మశానవాటికలో ప్రహరిగౌడ మరియు బాత్ రూమ్స్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లు హాజరై స్థానిక కార్పొరేటర్ కుర్ర షాలిని శ్రీకాంత్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొల్తూర్ మహేష్ , తెరాస నాయకులు మాదుగుల చంద్రారెడ్డి , దేవేందర్ , కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎంపీ సంతోష్ రావు జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన మేయర్లు



మేడిపల్లి, డిసెంబర్7 (ప్రజాపాలన) :రాజ్యసభ సభ్యులు ఎంపీ జోగినపల్లి సంతోష్ రావు జన్మదినం సందర్భంగా గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ ఆర్టీసీ కాలనిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు కుర్ర షాలిని శ్రీకాంత్ గౌడ్, కొల్తూరు మహేష్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్ ని జయప్రదం చెయ్యండి..:అఖిలపక్షం నాయకులు



మధిర, డిసెంబరు 07, ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక విధానాలకు పై రేపు జరుగుతున్న భారత్ బంద్ ను జయప్రదం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకున్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి శీలం నర్సింహారావు, మండల కార్యదర్శి మంద సైదులు, సిపిఐ టౌన్ కార్యదర్శి బెజవాడ రవి,ఏ ఐ ఏ ఎస్ జిల్లా నాయకులు మండల మండలాలకు నాగేశ్వరరావు,జిల్లా నాయకులు మొండితోక సుధాకర్ రావు , రావూరి శ్రీను ,దేవిశెట్టి రంగ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ గుప్తా, టీడీపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామనాథం,టీడీపీ పట్టణ అధ్యక్షులు హనుమంతురావు, మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత, చిత్తరు నాగేశ్వరరావు, చిరు వ్యాపార సంఘ అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, విద్యార్థి, యువజన, ప్రజలు తదితరులు..

## ఖమ్మం పాడు గ్రామం దళితులు గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట వంట చేస్తున్న నిరసకారులు



మధిర, డిసెంబరు 07, ప్రజాపాలన :ఖమ్మం పాడు గ్రామం లిదళితుల భూములను గ్రామ పంచాయితీ గ్రామకంఠం భూములని తీర్మానించి లి దళితులను వారి భూములు నుండి ఖాళీ చేయాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ నోటీసులు పంపించటం ను నిరసిస్తూ గ్రామస్తులు దళితులు లిపంచాయితీ కార్యాలయం ముందు పొయ్యిలు పెట్టి వంట చేసి బోజనాలు వండి నిరసన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తలంతా పంచాయితీ సర్పంచ్ ,సొసైటీ చైర్మన్ పదవులను ఏకగ్రవంగా చేసిన మాకు దళితుల మైన మా భూములను గ్రామ కంఠం అని తీర్మానం చేసి మాకు అన్యాయం చేయటం దుర్మార్గం అని గ్రామస్తులు బాధిత దళితులు వాపోతున్నారు .

# జిల్లా కేంద్రంలో బిజెపి విజయోత్సవ ర్యాలీ

### టిఆర్ఎస్ పై ఉన్న ప్రజా వ్యతిరేకత తోనే జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి విజయంసాధించింది

### బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్7 , ప్రజాపాలన : జిహెచ్ఎంసి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియా లో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సోమవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు కృషి వల్లే బీజేపీ జిహెచ్ఎంసి లో ఘన విజయం సాధించడం జరిగిందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ నిరంకుశ పాలనకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు బిజెపికి ఓటు వేసి గెలిపించారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ పతనం దుబ్బాక నుండి మొదలయ్యిందని , జిహెచ్ఎంసి లో కూడా బిజెపి విజయానికి దోహదపడిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం అనంతటా కూడా ఇదే ఫలితం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ని ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. రైతులకు అనుకూలంగా రైతు అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ నూతన వ్యవసాయ చట్టం తీసుకొస్తే దానిని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతో టిఆర్ఎస్ పార్టీ చేతులు కలిపి మంగళవారం జరిగే బందులో పాల్గొంటుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించాలని టిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకటేనని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు సన్న రకం వడ్లు వేయమని చెప్పి ఇప్పుడు తీరా పంట చేతికొచ్చాక ఐకెపి సెంటర్లో రైతులు తీసుకు వచ్చిన తర్వాత మద్దతు ధర చెల్లించకుండా రైతులను మోసం చేసిందని అన్నారు. రాష్ట్రం లో రెండో సారి అధికారంలోకి వచ్చాక రుణ మాఫీ చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలైన కూడా ఇప్పటికి రుణమాఫీ చేయకుండా రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోనె శ్యామ్ సుందర్ రావు, పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర రావు, రజినిష్ జైన్, ఎనగందుల కృష్ణమూర్తి, గోపతి మల్లేష్, ఆందుగుల శ్రీనివాస్, మునిమంద రమేష్, పెద్దపల్లి పురుషోత్తం, అరుముళ్ళ పోషం, పట్టి వెంకట కృష్ణ, జొగుల శ్రీదేవి, బోద్దున మల్లేష్, పత్తి శ్రీనివాస్, తుల మధుసూదన్ రావు, మాధవరపు రమణ రావు, బోయిని హరికృష్ణ, రంగ శ్రీ శైలం, జిల్లాలోని అన్ని మండల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంబీసీ ఇంచార్జ్ కంభం శివకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుక



మధిర, డిసెంబరు 07, ప్రజాపాలన :గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త,టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు శ్రీ జోగిన పల్లి సంతోష్ కుమార్ గారి జన్మదిన సందర్భంగా ఈరోజు మధిర నియోజకవర్గ ఎంబీసీ ఇంచార్జ్ కంభం శివకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత,టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ యన్నంశెట్టి అప్పారావు, డాక్టర్ మనోరమ,పల్లపోతు ప్రసాదరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా కేక్ కటింగ్, మొక్కలు నాటి అనాథ పిల్లలకు ఫ్రూట్స్ పంచడం జరిగింది గ్రీన్ ఇండియా సృష్టికర్త రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ గారి జన్మదినోత్సవాన్ని అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఒక మహా ఉద్యమం లాగా సాగుతుందని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ విధిగా మొక్కలు నాటి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగస్వాములు అవ్వాలని మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత కోరారు ఈ కార్యక్రమంలో వేల్పుల నాగరాజు,కంభం విజయ్ కుమార్, పద్మావతి,అరుణ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్ ను జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు



మధిర, డిసెంబరు 07, ప్రజాపాలన :? కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన రైతు వ్యతిరేక బిల్లులను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఈనెల 8వ తేదీన రైతు సంఘాలు చేపట్టిన భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు కోరారు. సోమవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వ్యవ సాయ చట్టాలు రైతులకు తీవ్ర నష్టానికి గురి చేస్తాయన్నారు. లక్షలాది మంది రైతులు ఢిల్లీలో శాంతియుతంగా వ్యవసాయ చట్టాలపై నిరసన వ్యక్తం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు మాదినేని రమేష్ చింతలచెరువు కోటేశ్వరావు నరసింహారావు పాల్గొన్నారు శీలం నరసింహారావు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



మధిర, డిసెంబరు 07, ప్రజాపాలన :ఈరోజుమధిర ఈరోజు శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం నందు ఉదయాస్తమాన పూజలలో మధిర నాగేంద్ర ఐటిఐ కాలేజీ అధినేత శ్రీ పాటిబండ్ల నాగేంద్ర మణి గారు వారి కుమార్తె నాగ శ్రీ లక్ష్మి గారి పేరుతో ఉదయాస్తమాన పూజలలో పాల్గొన్నారు ఈ పూజా కార్యక్రమాన్ని కేరళ సాంప్రదాయ ప్రకారం తాంత్రిక పూజతో శ్రీ శబరి దినేష్ గారిచే ఉదయం ఐదున్నర గంటలకు గణపతి హెూమం తో మొదలైనది ఏడు గంటలకు సి వేలి పూజా కార్యక్రమం 9 గంటలకు 18 రకాల అభిషేకాలు సాయంత్రం 8 గంటలకు సివిల్ పూజా 8 45 నిమిషాలకు శ్రీ స్వామివారి హరిహరాసనం తో ఈ ఉదయాస్తమాన పూజ ముగియనున్నది ఈ పూజా కార్యక్రమంలో శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ట్రస్ట్ సభ్యులు అయ్యప్ప భక్తులు మాలధారులు గురు స్వాములు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## శివ నామార్చన తో మారుమ్రోగిన మృత్యుంజయ స్వామి ఆలయం



మధిర, డిసెంబరు 07, ప్రజాపాలన : కార్తీక మాసం సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మధిర లో ని శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో భక్తులు వేకువజాము నుండి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాస ప్రత్యేకత. నేపద్యంలో మహిళలు స్వామివారి ఆలయం ముందు దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు రాయప్రోలు సత్యనారాయణ శర్మ తో పాటు పలువురు అర్చకులు పూజాదికాలను నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ది సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ రాధా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టారు.కార్తీక సోమవారం చివరి వారం సందర్భంగా చిన్న కాశీ గా పిలవబడే మధిర మృత్యుంజయఆలయంలోకి లో శివునికి అభిషేక కార్యక్రమంలో లో పాల్గొన్న %తీం% నాయకులు మొండితోక సుధాకర్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాల తో సుఖ సంతోషాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.

## 108 వాహనంలో ప్రసవం... తల్లి, బిడ్డ క్షేమం



మధిర, డిసెంబరు 07, ప్రజాపాలన :ఈరోజు తెల్లవారుజామున మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ లోని షేక్ రేష్మ వయస్సు 22 సంవత్సరాలు భర్త ఎస్ కె షఫీ ఆమెకు కు రెండో కాన్పు కావడంతో నొప్పులతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు సివిల్ ఆస్పత్రికి చేర్చడంతో అక్కడ ఉన్న వైద్యులు పరీక్షించి ఆమెకు కాన్పు ఇక్కడ కాదు అని చెప్పి గా వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని చెప్పగా మధిర 108 అంబులెన్స్ ను పిలిపించి వారిని ఖమ్మం తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో కొణిజర్ల గ్రామం వద్ద ఆమెకు నొప్పులు ఎక్కువ కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లంక సురేష్ ఆమెకు ప్రథమ చికిత్స అందించి ఆమె కు సుఖప్రసవం చేయగా పాపకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారూ వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది 108 సిబ్బంది ఈఎన్టి లంక సురేష్ ను పైలెట్ జెట్టి సెల్వ రాజు ను కుటుంబ సభ్యులు మరియు ఆస్పత్రి సిబ్బంది అభినందించారు.

## 49 డివిజన్ నుండి కేటీఆర్ సభ కి భారీ గా బైక్ ర్యాలీ



పాలేరు ఖమ్మం రూరల్ డిసెంబర్ 7 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం గౌరవనీయులు ఐటీ మరియు మునిసిపల్ శాఖ మంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల తారకరామారావు గారు ఖమ్మంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటానికి వస్తున్న సందర్భంగా 49 వ డివిజన్ నుండి %మీూా% కందాల ఉపేందరెడ్డి గారి పిలుపు మేరకు బెల్లం వేణు గారి ఆధ్వర్యంలో డివిజన్ నుండి పెద్దఎత్తున బైక్ ర్యాలీ చేయటం జరుగితుంది.ఈ కార్యక్రమంను ముందుండి నడిపించే డివిజన్ అధ్యక్షుడు దామాల రవి,కార్యదర్శి కొండలు,రైతు సమన్మయ అధ్యక్షుడు శేషగిరిరావు, ఖమ్మం %హాజ% సెల్ అధ్యక్షుడు బట్టిపోతుల సతీష్,పసిని కృష్ణ,మద్దెల ఉపేందర్,మధు గారు మరియు డివిజన్ యూత్,ప్రజలు పాల్గొన్నారు.

## ధూమపానంతో వినికిడి సమస్య

ధూమపానంతో కేన్సర్ మాత్రమే కాదు వినికిడి సమస్య కూడా వచ్చే అవకాశముందని పరిశోధకులు చెబుతున్నారు. వైద్య పరీక్షల్లో భాగంగా ధూమపానం వల్ల ఎదురయ్యే సమస్యలను పరిశీలిస్తే పొగతాగే వారిలో వినికిడి సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. జపాన్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ హెల్త్, మెడిసిన్ పరిశోధకులు 50వేల మందిపై పరిశోధనలు జరిపి దీనిని ధ్రువీకరించారు.

## చుండ్రుకు 'అల్లం'తో చెక్!

చుండ్రు సమస్య చిన్నదేం కాదు. అది అనేకరకాలుగా ఇబ్బంది పెడుతుంది. చుండ్రు నివారణకు రకరకాల షాంపులను ట్రై చేయడం కన్నా వంటింట్లోని అల్లం బాగా పనిచేస్తుందనే విషయం మీకు తెలుసా? తలపై చుండ్రుకు ఒక రకమైన ఫంగసే కారణం. ఆ ఫంగస్ వల్ల ఏర్పడే ఇన్‌ఫెక్షన్లపై అల్లం యాంటీసెప్టిక్‌గా బాగా పోరాడుతుందంటున్నారు సౌందర్య నిపుణులు.

కావాల్సినవి: తరిగిన అల్లం- రెండు టేబుల్‌స్పూన్లు, కొబ్బరి నూనె- మూడు టేబుల్ స్పూన్లు, కొద్దిగా నిమ్మరసం.

తయారీ: సన్నగా తరిగిన అల్లంలో కొబ్బరినూనె, నిమ్మరసం కలిపి పేస్టులా తయారుచేయాలి. పేస్టును తల కుదుళ్లకు పట్టించి అరగంట తర్వాత తలస్నానం చేయాలి. ఈ విధంగా వారానికి మూడుసార్లు చేస్తే చుండ్రు సమస్య దూరమవుతుంది.

## మాడు నొప్పి మటుమాయం

అరతులం గుంటగలగర ఆకు చూర్ణానికి సమానంగా బెల్లం, కరక్కాయ చూర్ణం కలిపి తింటే ఎసిడిటీ, పుల్లటి తేన్పులు, వాంతులు తగ్గుతాయి.

గుంటగలగర చెట్టు తాలూకు వేళ్లు, కాండం, ఆకులు, పూలు, కాయలు అనే ఈ పంచాంగాలను ఇతర ఆకుకూరలుగా వండి గానీ లేదా పచ్చడి నూరి అన్నంతో తింటూ ఉంటే రక్తహీనత తగ్గి, దేహదారుఢ్యం ఏర్పడుతుంది. తెల్ల వెంట్రుకలు వచ్చే అవకాశం లేకుండా పోతుంది.

ఆకు రసంతో తయారు చేసిన తైలాన్ని తలకు రాసుకుంటే, తలనొప్పి, జుట్టు సమస్యలు, చుండ్రు తగ్గుతాయి.

త్రిఫళా చూర్ణాన్ని ఆకు రసంతో నూరి ఎండించిన చూర్ణాన్ని రెండు గ్రాముల చొప్పున రెండు పూటలా తీసుకుంటూ ఉంటే తెల్లవెంట్రుకలు నల్లబడతాయి. కంటి చూపు వృద్ధి అవుతుంది.

ఆకు రసాన్ని మర్ధన చేస్తూ ఉంటే, కాళ్లూ, చేతుల మంటలు తగ్గుతాయి.

## మొలకలు చేసే మేలెంతో...



మొలకలు తింటే ఒంటికి మంచిది అనగానే 'అబ్బా...' అని ముఖం వేలాడేసేవాళు చాలామంది ఉంటారు. కానీ ఇది నిజం. వీటిని తినడం వల్ల శరీరానికి బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. తరచూ మొలకలు తినడం ఆరోగ్యానికే కాదు అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా ఎంతో మంచిది. డైట్‌లో పచ్చిమొలకలను తింటేనే మంచిది. ఎందుకంటే మొలకలను వేడి చేస్తే వాటిలోని పోషకాలు పోతాయి. ఇంతకూ వీటి ప్రయోజనాలు ఏమిటంటే...

జీర్ణశక్తికి మొలకలు చాలా మంచివి.

ఇవి జీవక్రియను పెంచుతాయి.

వీటి వల్ల ఎంజైముల పనితీరు బాగుంటుంది.

రక్తహీనత తగ్గుతుంది.

బరువు తగ్గుతారు. వెయిట్ మేనేజ్‌మెంట్ సులభం.

కొలెస్ట్రాల్‌ను, రక్తపోటును తగ్గిస్తాయి.

పిల్లల్లో న్యూరల్ ట్యూబ్స్ సమస్యలుంటే నివారిస్తాయి.

కాన్సర్ రాకుండా నిరోధిస్తాయి.

స్పష్టమైన కంటిచూపుకు కూడా మొలకలు తినడం ఎంతో మంచిది.

రోగనిరోధకశక్తిని పెంచుతాయి.

మొలకల్లోని విటమిన్లు, ఖనిజాలు, ఆర్గానిక్ కాంపౌండ్లలో పోషకవిలువలతో పాటు వైద్యానికి ఉపయోగపడే లాభాలు కూడా ఎన్నో దాగున్నాయి.

మొలకల్లో డైటరీ ఫైబర్, విటమిన్-కె, ఫొలేట్, విటమిన్-సి, ఎ, రిబోఫ్లేవిన్ వంటివెన్నో ఉన్నాయి. మినరల్స్ పరంగా మాంగనీసు, జింక్, కాపర్, మెగ్నీషియం, ఐరన్, కాల్షియం వంటి వి వీటిల్లో చాలా ఉన్నాయి.

మొలకలు తింటే శరీరంలో రక్త ప్రసరణ బాగా జరుగుతుంది.

గుండెజబ్బుల నివారణకు కూడా ఉపయోగపడతాయి.

ఎలర్జిక్ రియాక్షన్లపై బాగా పనిచేస్తాయి. ముఖ్యంగా బ్రొకోలీ మొలకలులాంటివి ఆస్తమా లాంటి ఎలర్జిక్ రియాక్షన్స్‌ను తగ్గిస్తాయి. మొలకల విషయంలో శుభ్రతను మాత్రం తప్పనిసరిగా పాటించాలి.

## నెయ్యి మంచిదే!

నెయ్యి అనగానే వద్దు...వద్దు అనేవారే ఎక్కువ. నెయ్యి తింటే శరీరంలో కొవ్వు పేరుకుపోతుందని చాలామంది భయపడుతుంటారు. కానీ ఆ రోజులు ఇప్పుడు మెల్లగా 'కరిగి' పోతున్నాయి. దీనికి కారణం నెయ్యిని ఆరోగ్యకారిణిగా గుర్తించి వాడేవారు ఎక్కువవుతుండడమే. ఇంతకూ నెయ్యి ఎలా ఆరోగ్యకరమో చూద్దాం..

పాలల్లో ప్రొటీన్ కాంపోనెంట్ కేసిన్ కారణంగా మిల్క్ ఎలర్జీలు వస్తాయనే అభిప్రాయం ఉంది. నిజానికి నెయ్యిని తయారుచేసేటప్పుడు పాలల్లో ఉండే లాక్టోస్, కేసిన్‌లు పైకి తేలతాయి. ఇలా నెయ్యిపై తేలిన వాటిని తీసేస్తారు.

కొవ్వును కరిగించే విటమిన్లు నెయ్యిలో ఉన్నాయి. వాటిల్లో విటమిన్-ఇ, ఎ, కెలు కూడా ఉన్నాయి. ఇవి కంటి చూపును ఆరోగ్యంగా ఉంచడమే కాదు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి.

పెద్దప్రేవు ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది.

నెయ్యి వాడకంవల్ల శరీరంలో ఆరోగ్యకరమైన ఇన్సులిన్ ప్రమాణాలుంటాయి.

శరీరంలోని ఇతర కొవ్వు, కలుషితపదార్థాలు సులువుగా బయటకు పోయేలా సహకరిస్తుంది.

నెయ్యిలో విటమిన్ కె2 పుష్కలంగా ఉంటుంది. ఎముకలకు కావాల్సినంత కాల్షియంను అందజేస్తుంది కూడా.

బ్రెయిన్ బాగా పనిచేయడానికి ఆరోగ్యవంతమైన ఫ్యాట్స్ అవసరం. అలాంటి మంచి ఫ్యాట్స్ ఎన్నో నెయ్యిలో ఉన్నాయి.

నెయ్యి వాడకం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

ఆవునెయ్యి వాడకం ఆరోగ్యానికి మంచిది.



# ఒంటరితనం అనారోగ్యకరం



ఒంటరితనమంటే ఇష్టమా? ఒంటరి జీవితానికి తప్పని పరిస్థితుల్లో అలవాటు పడిపోయారా? ఒంటరిగా ఉండాల్సి వస్తోందా? ఒంటరితనం వల్ల అనేకానేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నట్టు ఒహాయో స్టేట్ యూనివర్సిటీకి చెందిన వైద్య పరిశోధకుల బృందం తేల్చి చెప్పింది. ఒంటరితనమనేది అసౌకర్యంగా, విషాదంగా ఉండడంతో పాటు శరీరంలోని వ్యాధి నిరోధక శక్తికి ఎంతగానో చేటు తెస్తోందని ఈ బృందం ఇటీవల ఓ అధ్యయనం ద్వారా వెల్లడించింది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తి క్రమంగా క్షీణించిపోవడంతో పాటు, నిర్ధారణ చేయలేని అనేక అనారోగ్యాలు కూడా శరీరంలో ప్రవేశిస్తున్నట్టు ఈ బృందం వందలాది మందిని పరిశీలించిన తరువాత కనుగొంది. ఇల్లూ, ఆఫీసూ తప్ప మరేమీ పట్టక, ఇంట్లోనూ, ఆఫీసులోనూ కూడా తన పనేదో తాను చేసుకుంటూ పోతూ, ఎవరితోనూ కలవకపోవడమే ఓ మానసిక సమస్య కాగా, అది క్రమంగా శరీరంలో సృష్టించే తీవ్రస్థాయి అనారోగ్య సమస్యలు ఒకపట్టాన చికిత్సకు లొంగవని కూడా డాక్టర్లు చెబుతున్నారు. ఒంటరితనంతో ఉండాలనుకునేవారు ఎక్కువగా ఎవరితోనూ కలవడానికి, మాట్లాడడానికి ఇష్టపడరు. ఎక్కువ సేపు మాటా పలుకూ లేకుండా ఉండడంలోనే ఆనందాన్ని పొందుతారు. కానీ, ఈ ఆనందం ఎక్కువ కాలం కొనసాగదని, ఏదో ఒక రోజున సైలెంట్ కిల్లర్‌లా శరీరాన్ని కుప్పకూలుస్తుం దని ఈ బృందానికి నాయకత్వం వహించిన ప్రముఖ హృద్రోగ నిపుణురాలు డాక్టర్ లీసా జెరెంకా హెచ్చరించారు.

అందరితోనూ కలివిడిగా తిరిగే వారి కంటే ఒంటరిగా ఉన్నవారిలో మానసిక ఒత్తిడి అనేక రెట్లు ఎక్కువగా ఉంటుందని కూడా డాక్టర్లు చెబుతున్నారు. పైగా ఎంత పౌష్టికాహారం తీసుకున్నా వంటబట్టదని, పిండిపదార్థాలు, మాంసకృత్తులు క్రమంగా విషతుల్యంగా మారిపోతాయని వారు వివరించారు. గుండె జబ్బులు, డయాబెటిస్, ఆర్థరైటిస్, ఆల్జీమర్స్ వంటివి ఒంటరి జీవులకు ఇతరుల కంటే త్వరగా వచ్చే ప్రమాదముంది. శరీరం బలహీనపడడం, ఒక్కొక్క అవయవమే శక్తి కోల్పోవడం వంటివి ఒంటరి జీవుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. వీళ్లకు త్వరగా వయసు పైబడుతుందని కూడా జెరెంకా చెప్పారు. ఒంటరితనమంటే దీర్ఘకాలిక మానసిక ఒత్తిడితో సమానమని, ఎన్ని వ్యాయామాలు చేసినా, ఎంత పౌష్టికాహారం తీసుకున్నా వ్యర్థంగా మార్చే శక్తి దీనికి ఉందని ఆమె తెలిపారు. "మనసులోని విషయాలను ఇతరులతో పంచుకోకపోవడం, ఇతరులతో కలివిడిగా ఉండలేకపోవడం, సరదాగా గడపలేకపోవడం వంటివి ఆయుర్దాయాన్ని తగ్గించడమే కాక, చాలా తీవ్రస్థాయి అనారోగ్య సమస్యలు తెచ్చి పెడుతున్నాయి. పైగా అటువంటి వాళ్లలో అతి చిన్న అనారోగ్య సమస్య కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. పడిశెం కూడా ఎక్కువ కాలం పీడిస్తుంది" అని జెరెంకా చెప్పారు. స్థూలకాయం, స్థనాల కేన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్నవారి మీద పరిశోధన జరిపినప్పుడు ఈ ఒంటరితనం తెచ్చి పెట్టే సమస్యలన్నీ వెలుగులోకి వచ్చాయి. మరో విశేషమేమిటంటే, యు.సి.ఎల్.ఎ లోన్లీనెస్ స్కేల్ సహాయంతో ఈ ఒంటరితన సమస్యలను పరిశీలించినప్పుడు, సామాజిక సంబంధాలు లేనివారిలోనూ, ఒంటరిగా ఉండాలనుకునేవారిలోనూ నపుంసకత్వం, జడత్వం ఎక్కువ స్థాయిలో ఉన్నట్టు కూడా వెల్లడైంది. కలివిడిగా ఉండేవారు, అందరితోనూ సరదాగా ఉండేవారు చాలా త్వరగా అనారోగ్యాల నుంచి కోలుకుంటున్నారని, రొమ్ము కేన్సర్, హెర్పిస్, ప్రొటీన్ల క్షీణత, క్షయ, ఉబ్బసం, శ్వాసకోశ సంబంధమైన ఇతర సమస్యలు వంటి అనారోగ్యాల నుంచి కూడా వారే బాగా కోలుకుంటున్నట్టు తమ పరిశోధనల్లో వెల్లడైందని ఆమె తెలిపారు. ఒంటరిగా ఉండాలని కోరుకునేవారిలో యాంటీ బాడీస్ ఎక్కువగా ఉన్నట్టు తేలింది. దీర్ఘకాలం ఆరోగ్యంతో బతకాలన్నా, వ్యాధి నిరోధక శక్తి పెరగాలన్నా, శరీరంలో అనారోగ్యాలు నయం కావాలన్నా అందరితోనూ కలిసి మెలిసి ఉండడం, సరదాగా ఉండడం అనే లక్షణాలు మందులకంటే ఎక్కువ శక్తిమంతంగా పనిచేస్తాయని, ఒంటరితనంతో ఉండడమంటే శరీరాన్ని వ్యాధులకు చేజేతులా అప్పగించడమే జరుగుతుందని డాక్టర్ జెరెంకా చెప్పారు. స్నేహితులు, సరదాలు ఎక్కువగా ఉన్నవారిలో అనారోగ్యాలు సోకడం చాలా అరుదని ఆమె తెలిపారు.

## ఎండలో బయటకు వెళ్తున్నారా?

మండుతున్న ఎండల్లో మాయిశ్చరైజర్లు, సన్‌స్క్రీన్ లోషన్స్ చర్మానికి రాసుకోకుండా బయటకు అడుగు పెట్టొద్దు అంటున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకలాగంటే... వేసవిలో చర్మం పొడిబారిపోతుంది. కాబట్టి దాన్ని రీజనరేట్ చేయాలంటే వారానికి రెండు సార్లు ఫేస్ స్క్రబ్, మాస్కులు వేసుకోవాల్సిందే. చర్మ తత్వాన్ని బట్టి వాటిని ఎంపిక చేసుకోవాలి. దీనివల్ల మృతకణాలు పోతాయి. చర్మం ఉత్తేజితమవుతుంది. మాయిశ్చరైజర్లు, టోనర్స్ వల్ల చర్మం పొడిబారకుండా ఉంటుంది.

ఎస్‌పిఎఫ్ (సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్) ఉన్న మాయిశ్చరైజర్లు వాడేముందు ఫేషియల్ ఆయిల్‌ను ఉపయోగించాలి.

క్వినోవా పొట్టును పేస్టుగా చేసి, శరీరానికి ఎండ తగిలే ప్రాంతంలో రాసుకోవాలి. ఇలా చేస్తే చర్మం పొలుసులుగా అవ్వకుండా ఉంటుంది.

విటమిన్-సి ఉన్న సీరమ్స్, మాయిశ్చరైజర్లలోని యాంటాక్సిడెంట్లు చర్మాన్ని తాజాగా ఉంచుతాయి.

రాత్రి పడుకునే ముందు శరీరానికి ప్రైమ్‌రోజ్ ఆయిల్ రాసుకుంటే మంచిది. ఇందులో ఫ్యాటీ యాసిడ్స్ చర్మంలో ఉండే సహజమైన తేమను, సాగే గుణాన్ని కోల్పోకుండా కాపాడతాయి. లావెండర్ ఆయిల్ కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

వేసవిలో చర్మ సంరక్షణకు సంబంధించి విటమిన్-సి సీరమ్స్ తప్పనిసరి. ఇవి చర్మాన్ని వాయుకాలుష్యం బారినపడనీయవు.

చర్మసౌందర్యంలో తినే ఆహారం పాత్ర కూడా కీలకమే. వేసవి కాలంలో నూనె పదార్థాల జోలికి వెళ్లకూడదు. డెయిరీ ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. కేవలం పళ్లు, కూరగాయలే తీసుకోవాలి. ఎక్కువ నీళ్లు తాగడం వల్ల చర్మం డీ-హైడ్రేట్ కాకుండా ఉంటుంది.



# అదే నాకున్న పెద్ద జబ్బు



కె. నర్సింహ్మా, మిరియాల గూడ

జీర్ణక్రియ, విసర్జన క్రియ అత్యంత సహజంగా జరిగిపోవలసిన ప్రక్రియలు అంటూ ఉంటారు. కానీ, గత 10 ఏళ్లుగా నేను మలబద్ధకం సమస్యతో సతమతమవుతున్నాను. ట్రాక్టర్ డ్రైవర్‌నైన నాకు ఉండే శరీర శ్రమ చాలా ఎక్కువ. అందుకు అవసరమైన శక్తి కోసం మాంసాహారానికి ప్రాధాన్యమిస్తాను. రోజులో ఏదో ఒక పూట తప్పనిసరిగా మాంసాహారం ఉంటుంది. నా సమస్యకు అసలు కారణం ఇదేనని.. స్థానిక డాక్టర్ చెప్పారు అలా అని మానేస్తే నా వృత్తిలో నేను కొనసాగలేననిపిస్తుంది. అసలీ సమస్య ఎందుకు ఏర్పడుతుంది? దీన్ని అధిగమించే మార్గమే లేదా? ఈ స్థితిలో నేనేం చేయాలో ఏదైనా సలహా ఇవ్వండి?

సహజంగా చిన్న పేగులో జీర్ణం కాగా మిగిలిపోయిన వ్యర్థపదార్థాలు పెద్ద పేగుల్లోకి (కోలన్) చేరుకుంటాయి. అందులో ఎక్కువ భాగం పీచుపదార్థం, రసాయన ప్రక్రియ తర్వాత విడిపోయి మిగిలిపోయిన వ్యర్థాలు, ద్రవం ఉంటాయి. పెద్ద పేగుల గోడలు ఆ వ్యర్థాల్లోంచి నీరు, ఖనిజ లవణాల వంటి వాటిని అవసరమైనంత మేర పీల్చేసుకుని, రక్తప్రవాహంలోకి ప్రవేశపెడతాయి. అప్పటికీ మిగిలిపోయిన వ్యర్థాలను, పెద్ద పేగుల గోడలు తమ సంకోచ వ్యాకోచాల ద్వారా మలాశయంలోకి నెడతాయి. ఈ సంకోచ వ్యాకోచాలు అటానమిక్ నాడీ వ్యవస్థ ద్వారా నియంత్రించ బడతాయి. అయితే ఏవైనా వ్యాధుల వల్లగానీ, దీర్ఘకాలికంగా వాడుతున్న కొన్ని మందుల వల్లగానీ, ఆహారపు అలవాట్ల గానీ, కొందరిలో ఈ నాడీ వ్యవస్థ తన పనితనాన్ని కోల్పోతుంది. అంటే, పెద్దపేగుల గోడల సంకోచ, వ్యాకోచ ప్రక్రియ కుంటుపడుతుంది. ఫలితంగా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది. ఆహార పదార్థాల్లో సరిపడా పీచుపదార్థం లేకపోవడం, అవసరమైన మేరకు నీళ్లు తాగకపోవడం వంటివి మలబద్ధకం ఏర్పడటానికి దారి తీసే ఇతర ముఖ్య కారణాలు. మీ విషయానికొస్తే, ప్రతి రోజూ మాంసాహారం తీసుకునే అలవాటు ఉందన్నారు. అయితే మాంసంలో పీచుపదార్థం అసలే ఉండదు. అందుకే మాంసాహారుల్లో మలబద్ధకం సమస్య ఉండే అవకాశం చాలా ఎక్కువ. అయితే, మాంసాహారం తీసుకున్నా, రోజుకు ఒక పూటైనా పచ్చి కూరగాయల మిశ్రమంగా ఉండే సలాడ్ గానీ, విరివిగా పండ్లు తినడం గానీ, చేస్తే ఈ సమస్య ఉండదు. దాదాపు మాంసానికి సమంగా ఆకుకూరలు, కాయగూరలు తినడం ఎవరికైనా తప్పనిసరి మాంసాహారులకు అది మరింత అవసరం. తరుచూ కీరా దోసకాయలు తినడం కూడా అవసరమే. వీటితో పాటు రోజుకు 4 నుంచి 5 లీటర్లు తాగడం అలవాటు చేసుకుంటే మీ సమస్యను సులభంగానే అధిగమిస్తారు ఒకవేళ అప్పటికీ మీ సమస్య తొలగకపోతే గ్యాస్ట్రో ఎంటరాలజిస్టను సంప్రదించడం తప్పనిసరి.

# చిగుళ్లు బలంగా ఉండాలంటే..

నోరు, జీర్ణవ్యవస్థకు ముఖ ద్వారం. అందుకే నోటినోని ఏ భాగం వ్యాధిగ్రస్తమైనా దాని ప్రభావం, మన జీర్ణవ్యవస్థ మీద తప్పనిసరిగా పడుతుంది. చిగుళ్ల మీద పుండ్లు ఏర్పడి బ్యాక్టీరియాతో వ్యాధిగ్రస్తమై చీము పట్టినా, పళ్లల్లో రంధ్రాలు ఏర్పడినా, పళ్లు పుచ్చిపోయినా, ఇలా నోటిలోని ఏ భాగంలో అల్సర్లు ఏర్పడినా జీర్ణవ్యవస్థ అంతా కలుషితమవుతుంది. దీనికి తోడు నోటిలో లాలాజలం సరిగా స్రవించకపోయినా, లాలాజలంలో వివిధ జీర్ణ రసాయనాలు సరైన నిష్పత్తిలో లేకపోయినా, జీర్ణశక్తి కుంటుపడుతుంది.

శస్త్రచికిత్స లేకుండానే.....

నాలుక కింద, బుగ్గల లోపలి భాగంలో, చిగుళ్లమీద, గొంతులో నోటిలో ఎక్కడైనా ఒక చోట గానీ, ఎక్కువ చోట్ల గానీ ఏర్పడే పుండ్లను అల్సర్లు అంటారు. ఇతర వైద్య విధానంలో వీటన్నింటికీ యాంటీబయాటిక్స్ వాడతారు. వ్యాధి యాంటీబయాటిక్స్‌కు లొంగనప్పుడు, నయం చేసే మరో మార్గమేదీ లేదనిపించినప్పుడు శస్త్ర చికిత్సకు సిద్ధమవుతారు. అయితే శస్త్రచికిత్సల వల్ల దంతాలను స్థిరంగా ఉంచే చిగుళ్లు కిందికి జారిపోతాయి. ఈ క్రమంలో చిగుళ్లను, పళ్లను, పట్టి ఉంచే పునాది ఎముకలు మరింత బలహీనపడే అవకాశం ఉంది. చిగుళ్లను, ఎముకలను తమ తమ ఔషధాలతో కాపాడలేనప్పుడు ఇక శస్త్ర చికిత్స ఒక్కటే మార్గమనుకుంటారు. అయితే సకాలంలో మూలికా వైద్యులను సంప్రదిస్తే, ఈ శస్త్ర చికిత్సల అవసరమే ఉండదు. పంటినొప్పి కాస్త తీవ్రం కాగానే ఆ పన్నును తీసివేసే విధానాన్నే చాలా మంది అనుసరిస్తున్నారు. లేదా రూట్ కెనాల్ చికిత్సలు చేస్తున్నారు. అయితే ఈ రూట్ కెనాల్ చికిత్సల వల్ల అనేక రుగ్మతలు వస్తున్నట్లు పశ్చిమదేశాల వైద్యులే ఒప్పుకున్నారు. ప్రత్యేకించి, గుండె, మూత్రపిండాలు, కాలేయం, గాల్‌బ్లాడర్ (పిత్తాశయం) వీపు, మెడ, భుజం నొప్పులు, కొన్ని రకాల చర్మ వ్యాధులు ఈ రూట్‌కెనాల్ చికిత్సల వల్లే వస్తున్నట్లు వారు గుర్తించారు. అయితే, మూలికా వైద్యం పూర్తిగా భిన్నమైనది. ఇది, పంటి చిగుళ్ల, పంటి ఎముకల వ్యాధులను పూర్తిగా నయం చేయడమే కాకుండా, చిగుళ్ల సమస్యలు, దంత వ్యాధులు అసలే ఉత్పన్నం కాకుండా చేసే ఔషధాలు ఈ మూలికా వైద్యంలో ఉన్నాయి.

ఈ వ్యాధుల వెనుక

నిజానికి, చిగుళ్ల సమస్యలు, దంత వ్యాదులు తలెత్తడానికి గల అసలు కారణం మన ఆహార పానీయాల అలవాట్లు, దంత దావనం, నోటి ప్రక్షాళనలోని లోపాలే కారణం. రాత్రి నిద్రపోయే ముందు బ్రష్ చేసుకోకపోవడం, ఔషధ మిళిత మౌత్‌వాష్‌లతో పుక్కిలించడం మాట అలా ఉంచి, సాధారణ నీళ్లతోనైనా నోరు శుభ్రం చేసుకోకపోవడం మౌలిక కారణాలుగా ఉంటున్నాయి. దీనివల్ల ఆహార పదార్థాల అవశేషాలు, పళ్ల మధ్య ఇరుక్కుపోయి కుళ్లడం, ఇవన్నీ దంతాలు, చిగుళ్లు తరుచూ వ్యాధిగ్రస్తం కావడానికి కారణమవుతున్నాయి.

ఇవీ జాగ్రత్తలు

చిగుళ్లు, దంతాలు వ్యాధిగ్రస్తం కాకుండా ఉండడానికి, ఆహారం, ఇతర పానీయాలు తీసుకున్న ప్రతిసారీ టంగ్ క్లీనర్‌తో నాలుకను శుభ్రం చేసుకోవాలి. దీనికి తోడు చిగుళ్లను వేళ్లతో గట్టిగా నొక్కి, ఆ తర్వాత చిగుళ్లతో పాటు, దంతాలను మిగతా భాగాలను శుభ్రం చేసుకోవడం చాలా అవసరం. చిగుళ్లు, దంతాల్లో బ్యాక్టీరియా తీవ్రత పెరిగిన పుడు ఇతర వైద్య విధానంలోని ఎంతో శక్తివంతమైన యాంటీబయాటిక్స్ కూడా పనిచేయలేకపోతాయి. అంతిమంగా ఇది దంతక్షయానికి దారి తీస్తుంది.

మూలికావైద్యం

నిజానికి, జామ, బోడతరం, మారేడు, వెలగ, సర్ప సుగంధి, దబ్బ చెట్ల ఆకులు నోటి బ్యాక్టీరియాను నిర్మూలించగలవు. ఈ ఆకుల రసాన్ని ఒక్కోసారి 8 నిమిషాల చొప్పున పుక్కిలిస్తే, రెండు వారాల లోపుగానే నోటిలోని బ్యాక్టీరియా పూర్తిగా నశిస్తుంది.

ఆ తర్వాత చిగుళ్లు, దంతాలు గట్టిపడటానికి, మామిడి, మర్రి, జువ్వి, రావి, మేడి చెట్ల ఆకుల రసాన్ని రోజుకు మూడుసార్లు, ప్రతిసారీ 5 నిమిషాల చొప్పున పుక్కిలిస్తే సరిపోతుంది. మౌలికంగా, దంత సమస్యల వెనుక చాలా



వరకు విటమిన్ - సి లోపం ఉంటుంది. నోరు, ముక్కులోని మ్యూకస్ మెంబ్రేన్ బలహీనపడినప్పుడు నోటిలోని భాగాలన్నీ బ్యాక్టీరియా బారిన పడుతుంటాయి. ఆ విటమిన్ లోపాన్ని పూరించుకోవడం ద్వారా ఆ సమస్యల్ని అధిగమించవచ్చు కాకపోతే, అపరిశుభ్రత వల్ల తలెత్తే చిగుళ్లు, దంత వ్యాధులను విటమిన్ - సి నయం చేయలేదు. అలాంటి యాంటీబయాటిక్స్‌కు లొంగని చిగుళ్లు, దంతాల సమస్యలను సైతం మూలికా వైద్యం సమర్థమంతంగా నయం చేస్తుంది.

# సినిమాస్కోప్

## ఆమె ఈ సినిమాలో హీరో.. నేను కాదు



ఈమధ్య కాలంలో వరుసగా సినిమాలు చేస్తున్న యంగ్ హీరో సత్యదేవ్ ప్రస్తుతం 'గుర్తుందా శీతాకాలం' సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు నాగశేఖర్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ మూవీ లవ్ మాక్ టెయిల్ కు గుర్తుందా శీతాకాలం అధికారిక రీమేక్ అనే విషయం తెల్సిందే. ఈ సినిమాలో తమన్నాతో పాటు కీలక పాత్రల్లో మేఘా ఆకాశ్.. కావ్యశెట్టి నటిస్తున్నారు. ఇప్పటికే మొదటి షెడ్యూల్ ను పూర్తి చేసుకున్న ఈ సినిమాను రెండవ షెడ్యూల్ గత నెలలోనే ప్రారంభించాల్సి ఉన్నా తమన్నాకు కరోనా వల్ల ఆలస్యం అయ్యింది. తమన్నా కరోనాను జయించి.. ఇటీవలే 11త్ అవర్ వెబ్ సిరీస్ షూటింగ్ లో కూడా పాల్గొంది. అందుకే త్వరలోనే మళ్లీ గుర్తుందా శీతాకాలం సినిమా సెకండ్ షెడ్యూల్ ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్బంగా సినిమా గురించి సత్యదేవ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమాలో నా కంటే తమన్నా పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఆమె ఈ సినిమాకు నిజమైన హీరో అన్నట్లుగా సత్యదేవ్ అన్నాడు. లాక్ డౌన్ సమయంలో ఎన్నో కథలు విన్నా కూడా వెంటనే కనెక్ట్ కాలేదు కాని ఎప్పుడైతే ఈ కథ విన్నానో వెంటనే కనెక్ట్ అయ్యి నటించాలనే నిర్ణయానికి వచ్చాను అన్నాడు. తమన్నా ఈ సినిమాలో నటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశాడు.

## తెలుగు హీరోయిన్ కి ఆ సినిమా మైనసే !



చాందిని చౌదరి హీరోయిన్ గా చాలా కాలంగా నటిస్తోన్నా హీరోయిన్ గా ఇప్పటికీ సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అయితే ఆమె నటించిన సినిమాల్లో కాస్త పేరు వచ్చిన సినిమా అంటే.. ఈ మధ్య వచ్చిన "కలర్ ఫోటో" సినిమానే. ఈ సినిమా డైరెక్ట్ గా డిజిటల్ ఆప్ లో రిలీజ్ అయి.. నెటిజన్లను బాగానే ఆకట్టుకుంది. ముఖ్యంగా చాందిని చౌదరికి మంచి పేరు వచ్చింది. ఈ క్రమంలో కొన్ని ఆఫర్లు కూడా వచ్చాయి చాందినికి. అయితే, చాందిని నటించిన మరో మూవీ%ూ% "బొంబాట్" అనే సినిమా అమెజాన్లో విడుదలై బ్యాడ్ టాక్ తెచ్చుకోవడం.. ఆ సినిమాలో నటించినందుకు చాందినికి పెద్ద మైనస్ అయింది. పైగా చాందిని నటన, ఎక్స్ ప్రెషన్లు కూడా బాగాలేదు అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. చాందిని మంచి నటి అయినా.. ఎందుకు ఇలా నటించింది అంటూ ఆమె యాక్టింగ్ పై విమర్శలు వస్తున్నాయి. మొత్తానికి ఈ సినిమా రిజల్ట్ తో చాందినికి ఉన్న పేరు మొత్తం పోయేలా ఉంది.

## 'అధీరా' క్లైమాక్స్ పై ప్రశాంత్ నీల్ ట్వీట్స్ !

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా షార్ప్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన కేజీఎఫ్ చాప్టర్- 1 సృష్టించిన సంచలనాల గురించి కొత్తగా చెప్పక్కర్లేదు. ఇక ఈ చిత్రంలో ప్రధానమైన ప్రతినాయకుడి పాత్ర అధీరా కోసం బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ ను ఎంచుకున్న సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఈ సినిమా క్లైమాక్స్ ను షూట్ చేస్తున్నామని.. డెడ్లీ ఫైట్ మాస్టర్స్ తో అధీరా మీద ఫైట్ అద్భుతంగా వస్తోంది అన్నట్లు ప్రశాంత్ నీల్ ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. దీంతో సినిమా పై హైప్ మరింత పెరిగింది. ఇక సంజయ్ దత్ కి సంబంధించిన పార్ట్ ను ఇప్పటికే చాలా భాగం షూట్ చేశారు. కాగా సినిమా మొత్తంలోనే అధీరా డైలాగ్స్ మెయిన్ హైలైట్ గా ఉంటాయని తెలుస్తోంది. కాగా హొంబలే ఫిలింస్ సంస్థ అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాని తెరకెక్కిస్తోంది. యావత్తు భారతదేశం ఎదురు చూస్తున్న కొన్ని మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఈ సినిమా కూడా ఒకటనేది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మొదటి పార్ట్ బంపర్ హిట్ కావడంతో ఈ చిత్రం కోసం అన్ని భాషల ఇండస్ట్రీ ప్రేమికులు కూడా గట్టిగానే ఎదురు చూస్తున్నారు. ఇంతకీ కేజీఎఫ్ అనగా కోలార్ బంగారు గనులు. దశాబ్దాల క్రితం కోలార్ బంగారు గనుల్లో మాఫియా కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. కేజీఎఫ్ గనుల పై ప్రపంచ మాఫియా కన్ను ఎలా ఉండేది అన్న దానిని తొలి భాగంలోనే ప్రశాంత్ అద్భుతంగా రివీల్ చేశారు. పార్ట్ 2ల ఇంకా భీకర మాఫియాని పతాక స్థాయిలో చూపించనున్నారు.




## ప్రభాస్ 'ఆది పురుష్'లో లక్ష్మణుడు అతనే !




నేషనల్ స్టార్ ప్రభాస్ బాలీవుడ్ బడా దర్శకుడు సంజయ్ రౌత్ తో "ఏ- ఆది పురుష్" అనే మరో భారీ సినిమాని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 500 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఆదికావ్యం రామాయణం ఆధారంగా తెరకెక్కుతుంది. కాగా రాముడిగా ప్రభాస్, రావణుడిగా సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నారు. సీతగా కృతి సనోన్ నటిస్తోంది. అయితే తాజాగా సినీ వర్గాల సమాచారం ప్రకారం లక్ష్మణుడిగా తమిళ్ హీరో అథర్వా ను ఫైనల్ చేసినట్టు తెలుస్తోంది. ఇక అథర్వ వరుణ్ గజ్జలగొండ గణేష్ లో కూడా నటించిన సంగతి తెలిసిందే. ఇక కృతి సనోన్ గతంలో సూపర్ స్టార్ మహేష్ సరసన వన్: నేనొక్కడినే, నాగచైతన్య సరసన దోచేయ్ సినిమాల్లో నటించింది. ఇక తన మార్కెట్ కి తగ్గట్లుగానే బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాలను సెట్ చేసుకుంటూ ప్రభాస్ ముందుకు పోతున్నాడు. కాగా బాలీవుడ్ సంస్థ టీసిరీస్ ఏ బాలీవుడ్ స్టార్ తోనో ఇలాంటి భారీ సినిమాను చేయకుండా, సౌత్ హీరో అయిన ప్రభాస్ తో చేయడం నిజంగా విశేషమే. అన్నట్టు ఈ సినిమాని 3డి విజువల్ గ్రాఫిక్స్ తో ఒక మహదాద్భుతంగా తెరకెక్కించి దేశంలోని అన్ని భాషలతో పాటు విదేశాల్లోనూ భారీగా రిలీజ్ చేయనున్నారు.



## జక్కన్నని కలిసిన ఆలియా

తెలంగాణ గోండు వీరుడు కొమురం భీమ్‌గా యంగ్ టైగర్ ఎన్టీఆర్, మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజుగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ నటిస్తోన్న ఫిక్షనల్ పీరియాడిక్ మూవీ 'ఆర్‌ఆర్‌ఆర్'. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హైదరాబాద్‌లో రీసెంట్‌గా యాక్షన్ షెడ్యూల్‌ను పూర్తి చేసిన ట్రిపుల్ ఆర్ యూనిట్ మహాబలేశ్వరంలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించింది. ఈ షెడ్యూల్‌లో బాలీవుడ్ నటి ఆలియా భట్ జాయిన్ అయ్యింది. సెట్స్‌లో జాయిన్ కావడానికి ముందు ఆలియా భట్.. దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళిని కలిసి మాట్లాడారు "ఆర్‌ఆర్‌ఆర్ సెట్స్‌లోకి సీత పాత్రధారిగా నటిస్తోన్న టాలెంటెడ్ నటి ఆలియా భట్‌కు సాదర స్వాగతం పలుకుతున్నాం" అంటూ చిత్ర యూనిట్ తెలియజేసింది. ఇంకా ఈ చిత్రంలో అజయ్ దేవగణ్, సముద్రఖని, హాలీవుడ్ స్టార్స్ ఒలివియా మోరిస్, అలిసన్ డూడి, రే స్టీవెన్ సన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## రవితేజ సినిమా కోసం స్టార్ రైటర్ !

మాస్ మహారాజ రవితేజ చాలా రోజుల క్రితమే రమేష్ వర్మ దర్శకత్వంలో ఒక సినిమాను చేయడానికి కమిట్ అయిన సంగతి తెలిసిందే. ప్రజెంట్ ఆయన చేస్తున్న 'క్రాక్' షూటింగ్ చివరి దశలో ఉండటంతో ఈ సినిమాను పట్టాలెక్కించే పనిలో ఉన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్న ఈ సినిమాకి సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాయడం స్టార్ట్ చేశారు. రవితేజ సినిమాకి ఆయన డైలాగ్స్ రాయడం ఇదే మొదటిసారి. ఇక ఈ సినిమా కూడ ఔట్ అండ్ ఔట్ కమర్షియల్ ఎంటర్టైనర్ అని తెలుస్తోంది. ఇందులో రవితేజ డ్యూయల్ రోల్ చేస్తారని టాక్. అందుకే ఆయనకు జోడీగా రాశీఖన్నా, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటించనున్నారని సమాచారం. అలాగే 'గద్దలకొండ గణేష్' చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసి అలరించిన డింపుల్ హయాతీ ఇందులో కూడ ఒక స్పెషల్ సాంగ్ చేయనుందట. కోనేరు సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమేష్ వర్మ రవితేజతో గతంలో 'వీర' సినిమా చేయడం జరిగింది. ఆయన 'రాక్షసుడు' చిత్రంతో మంచి హిట్ అందుకున్నారు. అందుకే ఈ సినిమా మీద మంచి అంచనాలు నెలకొన్నాయి.

## వంశీ పైడిపల్లి.. అంత పెద్ద సినిమా తర్వాత



టాలీవుడ్ హై ప్రొఫైల్ డైరెక్టర్లలో వంశీ పైడిపల్లి ఒకడు. అతను మొదట్నుంచి పెద్ద స్టార్లతోనే సినిమా చేస్తున్నాడు. ప్రభాస్తో చేసిన తొలి సినిమా 'మున్నా' ఫ్లాప్ అయినా సరే.. అతడి రేంజ్ తగ్గలేదు. వరుసగా జూనియర్ ఎన్టీఆర్ రామ్ చరణ్ నాగార్జున మహేష్ బాబులతో అతను సినిమాలు చేశాడు. చివరగా చేసిన 'మహర్షి' ఎంత పెద్ద సినిమానో తెలిసిందే. మహేష్ లాంటి సూపర్ స్టార్ హీరోగా.. మూడు అగ్ర నిర్మాణ సంస్థలు కలిసి నిర్మించిన చిత్రమిది. సినిమా ఎలా ఉందన్నది పక్కన పెడితే 100 కోట్లకు పైగా బిజినెస్ చేసి అదే స్థాయిలో వసూళ్లు కూడా రాబట్టింది 'మహర్షి'. ఈ సినిమా తర్వాత మళ్లీ మహేష్తోనే ఓ చిత్రం చేయాలని ఆశపడ్డాడు వంశీ. అతను కూడా ఆసక్తితోనే ఉన్నాడు. కానీ వంశీ తయారు చేసిన స్క్రిప్టు నచ్చలేదు. దీన్ని పక్కన పెట్టి వేరే సినిమాకు వెళ్లిపోయాడు మహేష్. మహేష్ నో చెప్పి పది నెలలు కావస్తోంది. కానీ ఇంత వరకు తన తర్వాతి సినిమా ఏదో తేల్చుకోలేకపోయాడు వంశీ. టాలీవుడ్ బడా స్టార్లెవ్వరూ అతడితో సినిమా చేసే స్థితిలో లేరు. అందరికీ కమిట్మెంట్లు ఉన్నాయి. అలాగే వంశీతో చేయడానికి ఆసక్తి కూడా పెద్దగా లేకపోవచ్చు. దీంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నాడతను. ఈ పరిస్థితుల్లో ఒక చిన్న వెబ్ సిరీస్ చేయడానికి రెడీ అయ్యాడు వంశీ. అల్లు వారి ఆహా ఓటీటీ కోసం అతనీ సిరీస్ చేయబోతున్నాడు. టాలీవుడ్లో ప్రవీణ్ సత్తారు లాంటి వేరే డైరెక్టర్లు కూడా వెబ్ సిరీస్లు చేస్తున్నారు. బాలీవుడ్లో పెద్ద పెద్ద దర్శకులే ఈ సిరీస్ లు చేస్తుంటారు. కానీ వాళ్లందరూ ఆసక్తి తో ఇష్టపూర్వకంగా సినిమాల మధ్య కొంచెం ఖాళీ చేసుకుని అవి చేస్తున్నారు. కానీ టాలీవుడ్లో వంశీ స్థాయి దర్శకులెవరూ వెబ్ సిరీస్ల వైపు చూడట్లేదు. పైగా అతను సినిమా ఏదీ ఓకే అవక ఇది చేయాల్సి రావడం ఇబ్బందికరమే.

## బిజినెస్ మెన్ తో సింగర్ సునీతకు నిశ్చితార్థం !





ప్రముఖ సింగర్ సునీత వివాహం పై ఇప్పటికే అనేక రూమర్స్ వచ్చాయి. అయితే తాజాగా ఆ రూమర్లకు క్లారిటీ ఇచ్చారు సునీత. ఈ మేరకు డిజిటల్ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న బిజినెస్ మెన్ రామ్ వీరప్పనేనితో సోమవారం ఉదయం సునీత నిశ్చితార్థం జరిగింది. అతికొద్ది మంది సమక్షంలో ఇంట్లోనే సింపుల్‌గా నిశ్చితార్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత ఏమోషల్ గా స్పందించారు. 'అందరి తల్లిలాగే నా పిల్లల భవిష్యత్తు బాగుండాలని, మంచిగా స్థిరపరచాలని కలలు కంటున్నాను. అలాగే నా పిల్లలు కూడా నన్ను జీవితంలో బాగా స్థిరపరచాలని కోరుకున్నారు. అలాంటి అద్భుతమైన పిల్లలు ఉన్నందుకు అదృష్టవంతురాలిగా భావిస్తున్నాను. చివరికి ఆ క్షణం వచ్చింది. నా జీవితంలోకి మంచి స్నేహితుడిగా వచ్చిన రామ్ భాగస్వామిగా మారనున్నాడు. మేము ఇద్దరం త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నాము. నా జీవిత విషయాలను రహస్యంగా ఉంచుతున్నానని అర్థం చేసుకున్న నా శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదాలు.. ఎప్పటిలాగే నన్ను ఆదరించి, మద్దతుగా నిలుస్తారని ఆశిస్తున్నా.' అంటూ సునీత ఎమోషనల్ అయ్యారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989